

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 24 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 19


## ఉన్నత చదువులు చదివి

# జిల్లాకు మంచి పేరు తేవాలి



చదువుతో పాటు

సేవాభావం కలిగి ఉండాలి

నమస్కారం లోనే మన సంస్కారం ఉంది

సేవాభావం చేసినప్పుడే ప్రతి ఒక్కరికి

గుర్తింపు లభిస్తుంది

ఇంటర్ విద్యార్థినీ, విద్యార్థులకు

సన్మాన కార్యక్రమంలో

మంత్రి ధనసరి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 23 (మేజర్ న్యూస్) ఉన్నత చదువులు చదవడం గొప్పకాదని, ఉన్నత చదువులు చదివిన వారు సేవా భావం కలిగి ఉండి సేవ చేసినప్పటికీ వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ప్రకటించిన సందర్భంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థినీ, విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు మొదటి స్థానంలో నిలవడం ఆశించదగ్గ

మిగతా 2లో..



## బిఆర్ఎస్‌కు అండగా నిలిచిన

# ఓరుగల్లు

చరిత్రలోనే ఇది అతిపెద్ద బహిరంగ సభ

'రజతోత్సవ సభ'ను జయప్రదం చేద్దాం

ఏర్పాట్లను పరిశీలించిన

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ ఉద్యమ సమయంలో ఓరుగల్లు బి ఆర్ ఎస్ పార్టీకి అండగా నిలిచిందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈనెల 27న ఎల్కతుర్తి మండలంలో జరగబోయే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన సభా ప్రాంగణం, పార్కింగ్, ఇతర ఏర్పాట్లను బుధవారం కేటీఆర్ పరిశీలించారు. అనంతరం ఏర్పాట్లపై స్థానిక నేతలకు పలు సూచనలు చేశారు. ముందుగా జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడిలో మరణించిన దేశ పౌరులకు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏ కష్టం వచ్చినా, ఇబ్బంది వచ్చిన కెసిఆర్ వరంగల్ వైపే తిరిగి చూస్తారని ఆయన అన్నారు. బి ఆర్ ఎస్ రజతోత్సవ సభను వరంగల్ లో నిర్వహించడం మనందరికీ ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ సభ ఎవరిపై

మిగతా 2లో..

## సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరండి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

2 లో





## కాజీపేట ప్రాముఖ్యతను ఎట్టి పరిస్థితిలో తగ్గించకూడదు

కాజీపేట బస్టాండ్ విషయంలో త్వరితగతిన నిర్ణయం తీసుకోండి

అమృత్ భారత్ పథకం కింద వరంగల్,

కాజీపేట రైల్వేస్టేషన్లో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

కాజీపేట రైల్వే యూనియన్ తో సమావేశంపై వారి సమస్యలు పరిష్కరించాలి

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

7 లో

## అనుకున్న స్థాయిలో

## పనులు జరగడం లేదు

మే 10 నాటికి అన్ని పనులు పూర్తి కావాలి

జరుగుతున్న పనులపై ఎప్పటికప్పుడు సమీక్ష జరపాలి

వచ్చే పది రోజులు ఎంతో కీలకం

రాత్రింబవళ్లు పనులు జరిగేలా చూడండి

పనుల పర్యవేక్షణకు

ప్రత్యేక అధికారులను నియమించండి

దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

కాళేశ్వరం లో సరస్వతి పుష్కర పనుల పరిశీలన

అధికారులతో ప్రత్యేక సమీక్ష



2 లో

## ఉన్నత చదువులు చదివి
# జిల్లాకు మంచి పేరు తేవాలి



మొదటి పేజీ తరువాయి.. విషయమని, ఎంత నేర్చుకున్నాం అనేది ముఖ్యం కాదని నేర్చుకునే విషయాలు అనేకంగా ఉంటాయని అన్నారు. ఎవరైనా సముద్రాన్ని దాటగలరు కానీ జ్ఞానం ఎంత నేర్చుకున్న సరిపోదని అన్నారు. పోటీ పరీక్షల్లో నెగ్గడానికి జ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత చదువులు చదివిన వారు సేవ భావం లేనప్పుడు వారి చదువుకు గుర్తింపు ఉండదని అభిప్రాయపడ్డారు. ఉన్నత చదువులు చదివిన వారు మారుమూల గ్రామాలలోని ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు రావాలని, తాను సైతం భీకరమైన కరోనా సమయంలో ఏజెన్సీ గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడంతోనే తనకు గుర్తింపు లభించిందని వివరించారు. పిల్లలను పెద్దలను గౌరవించడం నేర్చుకోవడంతో పాటు సమాజ సేవ బాధ్యతలను నేర్చుకోవాలని, హాయ్ అనే పలకరింపు పదం మన సంస్కారం కాదని, నమస్కారం అని తెలిపారు. ములుగు జిల్లా విద్యార్థులలో పాటు తాను బాధ్యతలు వహిస్తున్న ఆసిఫాబాద్ జిల్లా విద్యార్థులు రెండవ స్థానంలో ఉండడం తనకు గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి రాష్ట్రంలో దేశంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, ములుగు జిల్లా విద్యార్థిని విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలపడానికి కలెక్టర్, విద్యాశాఖ అధికారులు చొరవ చూపడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయడంతో పాటు సన్మాన కార్యక్రమాన్ని, పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా అవార్డులు ఇప్పిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో ఎదుగుతూ సమాజ స్థితిగతులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి చంద్రకళ, లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

## సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరండి
### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి శాఖపరమైన, వ్యక్తిగత సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుక రావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సిబ్బందికి సూచించారు. అర్ముడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆర్ముడ్ రిజర్వ్ తో పాటు హోంగార్డ్స్ పాల్గొన్న ఈ సమావేశం లో పోలీస్ కమిషనర్ ముందుగా సిబ్బంది కి శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలు పై పోలీస్ కమిషనర్ సంబంధిత పరిపాలన విభాగం అధికారులను అడిగి తెలుసుకోవడం తో పాటు త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని సీపీ అధికారులను అదేశించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ విభాగంలో ఆర్ముడ్ రిజర్వ్ సిబ్బంది చాలా కీలకమని, మీరందరు కీలకమైన విధులు నిర్వహిస్తున్నారని, కావున వ్యక్తిగత శ్రద్దతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. మీరు నిర్వహించే విధులపై ఫిర్యాదులు రావద్దని, మీకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని. మీకు ఏదైనా సమస్య ఉంటే ముందుగా మీ సంబంధిత అధికారుల దృష్టి కి తీసుక వెళ్లాలని, వీలైనంత వరకు సదరు అధికారులు సమస్య పరిష్కరించబడుతాయని. మీ సమస్యలు పరిష్కరించేందుకు సిబ్బందికి అందుబాటులో ఉంటానని పోలీస్ కమిషనర్ తెలిపారు. సమావేశంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ఏ.ఎస్పీ మనన్ భట్, ఏసీపీలు జితేందర్ రెడ్డి,నాగయ్య, అనంతయ్య, సురేంద్రతో పాటు ఆర్.ఐ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు అండగా నిలిచిన ఓరుగల్లు

మొదటి పేజీ తరువాయి..

పోరాటం చేసేందుకు కాదని, గులాబీ పార్టీ 25వ సిల్వర్ జూబ్లీ వేడుకలు మాత్రమే అని అన్నారు. సభకు వచ్చే ప్రజానీకం కోసం సుమారు 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు, వైద్య బృందాలు, అంబులెన్స్ లు ఇతర అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, సభకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మూడు ఉమ్మడి జిల్లాల రహదారుల నుంచి వచ్చే కార్యకర్తల వాహనాలకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. సభా ప్రాంగ





ణంలో తాత్కాలిక మరుగుదొడ్లను, తాత్కాలిక హాస్పిటల్ ను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు, కార్యకర్తలకు, అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ జెడ్పీ చైర్మన్లు, వివిధ జిల్లాల, మండలాల పార్టీ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# అనుకున్న స్థాయిలో పనులు జరగడం లేదు

కాళేశ్వరం,ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ సూర్య:అనుకున్న స్థాయిలో పనులు జరగడం లేదని మే 10 నాటికి అన్ని పనులు పూర్తి కావాలని పనులు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, సీరియస్ గా తీసుకుని పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు .బుధవారం కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కర పనులను సంగీత నాటక అకాడమీ చైర్మన్ శ్రీమతి అలేఖ్య పుంజాల, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, లతో కలిసి పరిశీలించారు. వివిఐపి ఘాట్, సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు, 100 గదుల సత్రం పనులను పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖల వారిగా చేపట్టిన పనుల ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం శైలజ రామయ్యర్ మాట్లాడుతూ రానున్న 10 రోజులు చాలా ముఖ్యమని. ప్రతి రోజు పనుల్లో ప్రగతి రావాలని ఆదేశించారు. ప్రతి రోజు పనుల ప్రగతి, వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేయాలని సూచించారు.సరస్వతి విగ్రహం ఏర్పాటు మే మొదటి వారం వరకు పూర్తి చేయాలని దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సమయం సమీపిస్తుందని పనుల్లో వేగం పెంచాలని, రేయింబవళ్లు పనులు జరిగితే తప్ప పనులు పూర్తి కావని, ఆశించిన స్థాయిలో వేగంగా పనులు జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మే మొదటి వారం వరకు 7 హారతి ప్లాట్ ఫారమ్స్ కుడా పూర్తి చేయాలని తెలిపారు. ఘాట్, సరస్వతి విగ్రహం, సత్రం పనులు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర పనులు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక పర్యవేక్షణ అధికారులుగా నియమించి నిరంతరం పనులను పర్యవేక్షణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 10 వరకు అన్ని పనులు పూర్తి కావాలని, ఇంజినీరింగ్ అధికారులు టైం షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా





జరుగుతున్న కార్యక్రమమని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అన్నారు. వివిఐపి ఘాట్ వద్ద శాశ్వత మరుగుదొడ్లు, షవర్స్, భక్తులు బట్టలు మార్చుకునే గదులు 12 వ తేదీ వరకు ఫుల్ షేప్ లో పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. భక్తులు నది వరకు వెళ్ళడానికి అనువుగా అప్రోచ్ రోడ్డు నిర్మించాలని, వేసవి దృష్ట్యా నదిలోకి భక్తులు వెళ్ళడానికి అనువుగా అనువుగాక్వయర్ మాట్ ఏర్పాటు లో అవగాహన లేకుండా ఎందుకు చెప్తున్నారని పీఆర్ ఈఈపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిఐపి ఘాట్ వద్ద అదనంగా తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని ఆర్ డబ్ల్యూఎస్ ఈఈకి సూచించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తరలించడానికి 4 వాహనాలు సిద్ధంగా ఉంచాలని, గోతిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వేసి పూడ్చాలని సూచించారు. వివిఐపి ఘాట్ వద్ద లైటింగ్ పనులు 10వ తేదీ వరకు పూర్తి చేయాలని అన్నారు. వివిఐపి ఘాట్ వద్ద 100 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుతో పాటు 125 కెవి జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వివిఐపి ఘాట్ వద్ద మొక్కలు నాటాలని మే 10 వరకు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. ఘాట్ పైన చలువ పందిళ్లు వేయాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే తెలియచేయాలని, చెప్పకుండా మీలోనే దాచుకుంటే ఎలా చెప్పండని , సమస్య అలానే ఉంటుంది భక్తులు ఇబ్బందులు పడతారని, అందుకే సీరియస్ గా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ఆర్జేసి రామకృష్ణ రావు, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్హార్ నాయక్, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, డిపిఓ నారాయణ రావు, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, దేవాదాయ శాఖ ఈఈ కనక దుర్గా ప్రసాద్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ నిర్మల, ఇరిగేషన్ ఈఈ తిరుపతి రావు, ధార్మిక అడ్వైజర్ గోవింద రాజు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భూ భారతి ద్వారా సాధాబైనామ దరఖాస్తు లకు మోక్షం



## బాధిత కుటుంబానికి అండగా ఉంటా

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

దామెర: సూర్య(మేజర్ న్యూస్)మండలంలోని లేదల్ల గ్రామబిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హింగే శ్రీనివాస్ తల్లి రాధాబాయ్ ఇటీవలే మృతిచెందడంతో బుధవారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా రాధాబాయ్ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగితెలుసుకున్నారు. కార్యకర్తలకుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గండు రాము, మాజీ జెడ్పిటిసి కల్పనా కృష్ణమూర్తి, మాజీ ఎంపిపి కాగితాల శంకర్ మాజీ వైస్ ఎంపిపి జాకీర్ అలీ మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్లో హిందువులపై ఉగ్రవాదుల మారణకాండ ను ఖండిస్తూ క్రొవ్వత్తుల ర్యాలీ



తొర్రూర్ ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య) జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో ని పెహల్గాంవ్ వద్ద పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పర్యాటక హిందువులపై కాల్పులు జరిపి 30మందిని హతమార్చిన అమానుష ఘటనను తీవ్రంగా ఖండిస్తూ ఈరోజు తొర్రూరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి గెస్ట్ హౌస్ సెంటర్ వరకు క్రొవ్వత్తుల ర్యాలీ నిర్వహించి జీహాదీల కాల్పుల్లో అమరులైన వారికి నివాళులు అర్పించడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ మాట్లాడుతూ పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు మిలట్రీ దుస్తులు ధరించి మోసపూరితంగా జమ్మూ కాశ్మీర్ లో ప్రముఖ పర్యాటక కేంద్రం అయిన పెహల్గాంవ్ వద్ద పర్యాటక హిందువులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 30మందిని పొట్టన పెట్టుకున్నారు అని దీనికి నైతిక బాధ్యత వహిస్తూ జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఉగ్రవాదులు పర్యాటకుల ఐడెంటిటీ కార్డు లు చూసి కులం అడగకుండా, ప్రాంతం అడుగకుండా కేవలం హిందువువా అని మాత్రమే అడిగీ మరీ హిందువు అయిన పాపానికి వారి కుటుంబ సభ్యుల ముందరే అమానుషంగా చంపడం చాలా విచారకరం అని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ గారు మరోసారి సర్జికల్ స్ట్రైక్స్ వంటివి చేసి ఉగ్ర మూకలను తుదముట్టించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, రూరల్ మండలం అద్యక్షుడు గట్టు రాంబాబు, రాజ కుమార్,విష్ణు, మంగళపల్లి యాకయ్య,గట్ల భరత్,జలగం రవి,గంధం రాజు,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,పప్పుశెట్టి సంతోష్,కుమ్మరికుంట్ల శివ, నడిగడ్డ సందీప్, శ్రీనివాస్ చారి, తేజస్, తదితరులు పాల్గొన్నారు.



### భూ భారతి తో.. భూములు భద్రం

### స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

లింగాల ఘనపురం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ సూర్య: భూభారతితో భూములు భద్రమని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం లింగాల ఘనపురం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద భూ భారతి - ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగారైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.అనంతరం శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి అన్నారు తెలంగాణ రాకముందు గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ భూమిని సాదా బైనామల ద్వారా కొనుగోలు చేసి గత 12 ఏళ్లుగా అనుభవంలో ఉంటూ 12 అక్టోబర్ 2020 నుండి 10 నవంబర్ 2020 మధ్య కాలం లో తమ భూముల క్రమబద్ధీకరణ కొరకు దాదాపు 10 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నా కూడా ధరణి ద్వారా అట్టి దరఖాస్తులకు పరిష్కారం లభించలేదని తెలిపారు. కానీ ఈ భూ భారతి





ద్వారా ఆ దరఖాస్తులకు మోక్షం కలుగుతుందన్నారు ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారి భూములకు భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ మోకపై ఉన్న రైతులకు హక్కు ఉండాలన్నదే భూ భారతి చట్టం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు.భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందన్నారు. ధరణి పోర్టల్ ద్వారా పరిష్కారం కానీ అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు. భూ భారతి చట్టంలో తహసిల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే అప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం ఉందని ,భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పని సరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు.వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని తెలిపారు.భూమి హక్కుల రక్షణకు భూ భారతి చట్టం ఉపయోగకరమైందని,రైతులు దీన్ని అర్థం చేసుకుని ఉపయోగించు కోవాలని సూచించారు. సదస్సు లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపిరామ్, మండల తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అన్ని విధాలా ఉపయోగపడే చట్టం భూ భారతి

### రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా

### రెవెన్యూ సిబ్బంది పని చేయాలి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

వర్ధన్నపేట సూర్య మేజర్ న్యూస్: భూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి - 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. బుధవారం వర్ధన్నపేట టౌన్ పరిధిలోని ఏబిఎస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి అదనపు కలెక్టర్ సంధ్యా రాణి లతో కలిసి ఎమ్మెల్యే ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు. రైతులు అడిగిన సందేహాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించుకుంటున్నామని తెలిపారు. ఆర్ఓఆర్, 1బీ, ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా





బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్లైన్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. రైతులు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలి ఆన్ లైన్ లోనే స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉండే విధంగా ఆన్లైన్ మానిటరింగ్ సిస్టంను రూపొందించాలని కలెక్టర్ కి సూచించారు. వ్యక్తిగతంగా తప్పులు చేయడానికి అవకాశం లేకుండా వ్యవస్థను అవినీతి రహితంగా మార్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని వెల్లడించారు. రైతులతో పాటు అధికారులకు ఒరియేంటేషన్ క్లాసులు నిర్వహించాలని తెలిపారు.అనంతరం వర్ధన్నపేట మండల పరిధిలోని వెంకట్రావుపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడుతగా 1 లక్ష రూపాయలు చెక్కులను కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ సంధ్యారాణి , మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, ఎమ్మార్వో విజయ సగర్, ఎంపీడీఓ వెంకటరమణ, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వరంగల్ జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుపత్రి భాను ప్రసాద్, కుల్ల యాకాంతం, మండల మహిళ అధ్యక్షురాలు మరుపట్ల అరుణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం తెలంగాణ రైతుల చుట్టం




- ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి
- భూ భారతి ద్వారా పెండింగ్లో
- ఉన్న సాదా బైనామా దరఖాస్తులకు పరిష్కారం
- హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం
- భూ తగాదాలు తలెత్తకుండా పట్టా
- పాసు పుస్తకాలలో హద్దులతో కూడిన భూమి పటం
- భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల
- అప్పీల్ వ్యవస్థ, రైతులకు ఉచిత న్యాయ సహాయం
- జూన్ 2 నుండి పూర్తిస్థాయి అందుబాటులోకి రానున్న భూ భారతి పోర్టల్
- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్




ఇనుగుర్తి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం-2025 పై రైతులకు,సామాన్య ప్రజలకు సులువుగా అర్థమయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తుంది. అందులో భాగంగానే ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ముందుగా తెలంగాణ జాతీయ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ మాట్లాడుతూ ధరణి ద్వారా పరిష్కారం లభించినటువంటి భూములకు భూ భారతి ద్వారా ఉపశమనం లభిస్తుందని అన్నారు. భూ సరిహద్దుల విషయంలో తగాదాలు తలెత్తకుండా పట్టా పాస్ పుస్తకాలను సరిహద్దులతో కూడిన భూమి పటాన్ని పొందవచ్చని అన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ దరఖాస్తులను రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు జిల్లా కలెక్టర్లు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వ, భూధాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం భూ భారతిలో ఉందని అన్నారు. భూ సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థను ఈ చట్టం ద్వారా ఏర్పాటు చేశారని



అన్నారు. భూమి హక్కుల రికార్డులు భూభారతి పోర్టల్ లో అందరికీ అందుబాటులో ఉంటాయని, ధరణి చట్టంలో ఎవరైనా తమ రికార్డులను కనిపించకుండా చేసుకునేలా అవకాశం ఉండేదని, భూ భారతిలో అలా ఉండదని ఎవరైనా చూసుకోవచ్చు అని అన్నారు. ఎవరైనా భూహక్కుల రికార్డ్ ధ్రువీకరణ పత్రాన్ని పొందాలంటే భూ భారతిలో ఉన్న ఫారం నింపి పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకుంటే సంబంధిత తాహసిల్దారులు ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేస్తారని అన్నారు.అదేవిధంగా ఈ చట్టం ద్వారా రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా లభిస్తుందని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి మాట్లాడుతూ గత ధరణి సమయంలో రైతులు చిన్న చిన్న భూ విషయాలకు చాలా ఇబ్బందులు పడేవారని అట్టి సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తెస్తే వారు ఏం చేయలేని పరిస్థితిలో ఉండేవారని గుర్తు చేశారు.ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం 2025, ద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన సేవలు అందిస్తామన్నారు.భూ భారతి అవగాహన సదస్సుకు హాజరైన కొంతమంది రైతులు అడిగిన ప్రశ్నలకు అదనపు కలెక్టర్, కలెక్టర్ సమాధానాలు ఇచ్చి రానున్న గ్రామ సభల ద్వారా తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా కోరారు.సదస్సుకు హాజరైన రైతులు భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025 మంచి నిర్ణయం అని రైతులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరబ్రహ్మచారి,మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి,ఇనుగుర్తి మండల తాహసిల్దార్ కుసుమ రవీందర్, ఇన్చార్జ్ ఎంపీడీవో గురిజాల హరిప్రసాద్,డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు,డిప్యూటీ తాహసిల్దార్ తోట శ్రీనాథ్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు,ప్రజాప్రతినిధులు,రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపరిష్కారానికి భూభారతి చట్టం సహాయపడుతుంది

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### ఆర్ ఓ ఆర్ చట్టంపై రైతులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



నెల్లికుదురు ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య) : రైతులకు ఉండే భూ సమస్యల పరిష్కా రానికి భూ భారతి చట్టం సహాయ పడు తుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని రైతువేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినభూ భారతి చట్టం25 ఆర్ ఓ ఆర్ పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రైతులకుఅవగాహన కల్పిం చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన భూభారతి చట్టంతో సులభతరంగా ,న్యాయ మైనసేవలుఅందుతాయని,తమ సమస్యలు దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని,వివిధ స్థాయిలలోనిర్ణీత సమయాలలో దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు న్యాయం చేయడం జరుగుతుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారం కోసంమార్పులు చేర్పులు చేయడం జరుగుతుందని ,ధరణి పోర్టల్లలోరెవెన్యూ అధికారులకుఏమాత్రం అధికారం లేకుండా ఉండేదని,నూతన చట్టంలోఅనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు.తద్వారా నూతన రికార్డులనిర్వహణకు సులభతరంగా ఉంటుందనిఅన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు రెవెన్యూ కలెక్టర్ వీరబ్రహ్మచారి,రెవెన్యూ డివిజనల్ అధికారులుకృష్ణవేణి,గణేష్,ఏడీల్యాండ్ సర్వే నరసింహమూర్తి,తహసిల్దార్ కే రాజు,ఎంపీడీవో బాలరాజు, డిప్యూటీ తహసిల్దార్ తరంగిణి, ఎంపీ ఓ పద్మ,, అగ్రికల్చర్ ఏవో అధికారులు తదితరులు ఉన్నారు.

## తేమ శాతం రాగానే కొనుగోలు జరగాలి

### అకాల వర్షాలకి తగు జాగ్రత్త లు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

### నెల్లుట్ల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



లింగాల ఘనపూర్, ఏప్రిల్ 23 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రేమ శాతం రాగానే కొనుగోలు జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం లింగాల ఘనపూర్ మండలం లోని నెల్లుట్ల ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ పరిశీలించి సంబంధిత ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.అకాల వర్షాల నేపథ్యంలో రైతులు కళ్లాల్లోని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈదురు గాలికి ధాన్యం ఎగిరి పోకుండా టార్పాలిన్లను పకడ్బందీగా ధాన్యం కుప్పలపై



కప్పాలని సూచించారు. నిర్దిష్ట తేమ శాతం రాగానే కొనుగోళ్లు పూర్తిచేసి, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. అలాగే సరిపడా టార్పాలిన్లు అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు వివరాలు ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్ , మండల తహసీల్దార్ రవీందర్,ఐకేపీ నిర్వాహకులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగాలి



**ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సోమిడి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, అధికారులు**





కాజీపేట, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కాజీపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమిడిలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చిందని, సరిపోను గన్ని బ్యాగులు ఉన్నాయా అని, టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయా, ధాన్యం కొనుగోలు చేస్తున్నప్పుడు తేమశాతాన్ని చూస్తున్నారా, కొనుగోలు కేంద్రం వద్ద ఎలాంటి ఏర్పాట్లను చేశారని అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యంలో తాలు లేకుండా శుభ్రంగా ఉండాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని, రవాణా సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ధాన్యం అమ్మిన రైతుల వివరాలను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలో వారి ఖాతాల్లో అమ్మిన దాన్యం డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అధికారులు నిర్వాహకులకు, హార్వెస్టర్ యజమానులకు పలు సూచనలు చేశారు. హార్వెస్టింగ్ యజమానులు యంత్రం ద్వారా వరికోత చేస్తున్నప్పుడు ధాన్యం శుభ్రంగా వచ్చేటట్టు చూడాలని అధికారులు వారికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, కాజీపేట తహసీల్దార్ బావ్ సింగ్, సంబంధిత శాఖ అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం

**భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం**

**అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



వాజేడు ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ సూర్య: రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని, దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. బుధవారం వాజేడు మండలం కేంద్రం లోని రైతు వైదిక లో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు లేకుండా జవాబుదారితనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించి సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా 'భూధార్'ను రూపొందించనున్నట్లు తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సర్దార్ సింగ్, తహసిల్దార్ ఇతర శాఖల అధికారులు, రైతులు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




## IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT HANAMKONDA

G.W.O.PNO. 7 Of 2025

Between :
Kasagoni Varalaxmi and others
petitioner
And
To Whom so ever it may concern
and another ..Respondants

## NOTICE

To:1.To
Whom so ever it may concern It is to inform to the General Public that the above Named minor Petitioner through their mother kasa goni Varalaxmi as guardian filed GWO P.No.7 Of 2025 to Per mit his guardian more Kasagoni Varlaxmi to sell R.C.C Building consists of Ground Floor with open Land in plot No. 57(part), measuring 180 sq . yards, Equivalent to 150.48 Sq. Mtrs, having Plinth Area 1166 Sq.Ft. bearing Greater Wara ngal Municipal CorporatonH.NO. 31-3-734/4, forming part of Survey Nos.10ఆ (Formerly 10) and 12ఇ (Formerly12) of Wad depally Revenue Village ,Hanu makonda City and District i.e, Schedule mentioned property trying in the name of Minor petitioner in order to meet the Educational Expenses livelihood and other welfare necessities of Minor on the file of the Principal District Judge at Hanumakonda vide GWOP. NO.7 Of 2025 and the same is Posted on 30-04-2025 for filling objections by anybody.Therefore if any body have any objections can file the same on 30-04-2025 at 10.30 AM before the Hon'ble Court.If no objections are received, the court grants the relief as prayed for in the above GWOP.
SCHEDULE PROPERTY: All that R.C.C Building Consists of Ground Floor with open land in plot No 57 (part) measuring 180 Sq.yards, equivalent to 150.48 sq. mtrs, having Plinth Area 1166 sq.ft. bearing Greater Warangal Municipal Corporation HNO.31-3-734/4, For ming part of survey Nos.10ఆ (Formerly10)and 12/ఇ (Formerly 12) of Waddepally Revenue Village, Hana mkonda City and District and it is in Ward no. 31,Block No.3 of Greater Warangal Municipal Corporation, bounded by:
East: H.NO. 31-3-734/5, belongs to A.Nagaraju. West: open plot Nos. 58 and 59 belongs to S.Sudhakar. North :open Plot No 61 belongs to S. Sudhakar. South:40'-00 ft. Wide Road.

/ By order of the Hon'ble Court /

Sri. NAGAPURI RAMESH GOUD
Advocate for the petitioner H.No.2-4-370/1
Ramnagar, Hanamkonda.

# ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి



హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య

జిల్లా కలెక్టరేట్ లో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల

సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాలు

చిన్నారులకు బారసాల, అక్షరాభ్యాసం,

గ్రాడ్యుయేషన్ డే, కార్యక్రమాలు

గర్భిణులకు సామూహిక సీమంతం

ఆడ పిల్లలకు జన్మనిచ్చిన తల్లి తండ్రులకు ఘన స్వాగతం






హనుమకొండ సూర్య ప్రతినిధి ,ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ సూర్య: ఐదేళ్ల లోపు చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలు పౌష్టిక ఆహారం తప్పని సరిగా తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలంటే జిల్లాలోని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రణాళికబద్ధంగా లబ్ధిదారులకు అందాల్సిన సేవలు సకాలంలో అందించాలని తెలిపారు. లోపపోషణ లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అనుబంధ పోషకాహారం, ఆరోగ్యం, పోషకాహార విద్య, ప్రీస్కూల్ విద్య, రోగనిరోధకత, రెఫరల్ సేవలు,ఆరోగ్య పరీక్షలు తదితర సేవలు అందుటకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోషణ పక్వాడ 2025 ఉద్దేశాలకనుగుణంగా మొదటి వంద రోజులపై దృష్టి సారించాలని, గర్భిణీ దశ నుండి పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చే వరకు 1000 రోజులుగా పరిగణించి బడుతుందని అన్నారు.ఈ సందర్భంగా జాతీయ బాలిక దినోత్సవం రోజున ఆడ పిల్లలకు జన్మ నిచ్చిన ఐదుగురు చిన్నారులను వారి తల్లి తండ్రులకు తివాచి పరచి ఘనంగా స్వాగతించి కలెక్టర్ ఆధ్వర్యంలో సన్మానించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన, గర్భిణీలకు సీమంతం కార్యక్రమాల్ని నిర్వహించారు, ప్రీస్కూల్ పూర్తి చేసుకున్న చిన్నారులకు కాన్వోకేషన్ తదితర కార్యక్రమాలు, సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఆరుగురు లబ్ధిదారులకు పోస్టాఫీసు పాస్ పుస్తకాలను అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని మూడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి చిన్నారులు అంగన్వాడి కేంద్రం, వివిధ రకాల పాటలకు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్డీఓ రూప్సి లక్ష్మి బాయి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఆయుష్ వైద్యులు డాక్టర్ మహేందర్, జిల్లా న్యూట్రిషన్ స్పెషలిస్ట్ డాక్టర్ సరళ, సిడిపిఓ లు విశ్వజ, స్వరూప, స్వాతి, పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ టీ సుమలత, జిల్లా మిషన్ శక్తి కో ఆర్డినేటర్ డి కళ్యాణి, సీనియర్ అసిస్టెంట్ వి.వెంకట్రాం, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సింధురాణి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు, టీచర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే




తరిగొప్పుల ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య) : వేసవి సెలవుల్లో పెద్దల పర్యవేక్షణ లేకుండా విద్యార్థులు చెరువులు బావుల దగ్గరికి వెళ్లకూడదని ఉదయం మరియు సాయంకాలంలో మాత్రమే ఆడుకోవాలని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ అర్జున లక్ష్మి అన్నారు బుధవారం రోజున అబ్దుల్ నాగారంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులకు సమావేశం, మరియు విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ అర్జున్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు వేసవి సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఉదయం సాయంత్రం మాత్రమే ఆడుకోవాలని ఎండలు ఎక్కువగా ఉన్నాయని బయట తిరిగితే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని దీనికి తోడు వ్యవసాయ బావుల వద్దకు పిల్లలు వెళ్లకూడదని వారు సూచించారు పిల్లల అభిరుచి మేరకు బొమ్మలు పెయింటింగ్ లు క్రాఫ్ట్ వర్క్ ఇంట్లో చేసే విధంగా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి అన్నారు విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డు మెమెంటోస్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత స్వరూప పెద్దన్న విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# పాకిస్థాన్ దిష్టిబొమ్మను దగ్ధం



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ సూర్య: జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా లోని పెహల్గాంలో మంగళవారం పర్యాటకుల పై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తు దానికి నిరసనగా బుధవారం బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తాలో బిజెపి శ్రేణులు పాకిస్తాన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ సభ్య సమాజం ఈ దాడినీ తీవ్రంగా ఖండిస్తోందని ఇది సిగ్గుమాలిన చర్యగా సమాజం చూస్తోందని తెలిపారు. పాకిస్తాన్ అసమర్థ నాయకత్వానికి ఈ ఘటన పరాకాష్ట అని పేర్కొన్నారు. ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్ లో పాకిస్తాన్ నిప్పులు పోస్తోందని,భారత్ ను దెబ్బతీయాలని పాక్ చూస్తే దానికి తగిన మూల్యం చెల్లించుకున్నట్లే అని పాకిస్తాన్ మా సహనాన్ని పరీక్షిస్తుందని అన్నారు. భారత తలుచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ లేకుండా చేస్తామని హెచ్చరించారు. రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్, పహల్గామ్ లో అమాయక ప్రజల పై జరిగిన ఉగ్రదాడి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది అని, అమాయకుల ప్రాణాలు తీయడం పిరికి పందల హేయమైన చర్య అని అన్నారు. 370 ఆర్టికల్ రద్దు చేసి జమ్ము కాశ్మీర్ భారత్ లో భాగమేనని ప్రధాని నరేంద్ర మోడీ చాటి చెప్పారని అన్నారు. కాశ్మీర్ లో ప్రకృతి సంపదతో పర్యాటకం తిరిగి ప్రారంభమైంది. అలాంటి చోట ఉగ్రవాదుల దాడి చేయడం అమానుష చర్య అని భారత సహనాన్ని పరీక్షిస్తే పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించక తప్పదు అని హెచ్చరించారు. భారత ప్రజలను ఈ ఘటన గాయపరిచిందని, ఈ దారుణమైన చర్యకు పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని, న్యాయం ముందు నిలబెట్టి శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికే ప్రకటించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 30 మంది అమాయక ప్రజలు మృతికి తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటారు అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కాళీ ప్రసాద్ రావు ,డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, ఆర్. పి.జయంత్ లాల్, రత్నా లక్ష్మి, నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, ఆకుల శ్రీకాంత్, మామిడాల నరేందర్, జైపాల్ రెడ్డి, సంద్ర మధు, తిరుపతి నాయక్, సంపత్ రెడ్డి, మట్ట రాజశేఖర్ రెడ్డి, తీగల భరత్ గౌడ్, ఉడుతల బాబు, కృష్ణమ చారి, గొరైఓం ప్రకాష్, కళ్యాణ్, రఘుపతి, బొమ్మసాని అనిల్, గాంధసిరి శ్రీకాంత్, ఆడెపు రాజు, ప్రసాద్, రామకృష్ణ, మధుచంద్ర యాదవ్, రేనుకుంట్ల కళ్యాణ్, నిఖిల్ చోప్రా, అరణ్య రెడ్డి, ఉడుతల మురళి, ఉష రెడ్డి, నాసం కరుణ, భాగ్యలక్ష్మి, రవినాయక్, అఖిల్, మైస రాజు, శివ, తదితరులు పాల్గొన్నారు.



# కాజీపేట ప్రాముఖ్యతను ఎట్టి పరిస్థితిలో తగ్గించకూడదు

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అభ్యర్థనల పట్ల సానుకూలంగా స్పందించిన రైల్వే జీఎం

### మరో మూడు రోజుల్లో కాజీపేట రైల్వే యూనియన్ తో జీఎం సమావేశం



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ సూర్య: కాజీపేట ప్రాముఖ్యతను ఎట్టి పరిస్థితుల్లో తగ్గించకూడదని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మెనేజర్ అరుణ్ కుమార్ జైన్ తో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశం అయ్యారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో పెండింగ్ లో ఉన్న రైల్వే సమస్యలను పూర్తి చేయాలని సికింద్రాబాద్ రైల్ నిలయంలో జీఎం ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ లో కీలకమైన కాజీపేట జంక్షన్ ప్రాముఖ్యతను ఎట్టి పరిస్థితుల్లో తగ్గకుండా చూడాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రైల్వే జీఎంను కోరారు. కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బందిని విజయవాడలోని లోకో రన్నింగ్ డిపో బదిలీ చేయడం, ప్రస్తుతం కాజీపేట లోకో రన్నింగ్ స్టేషన్ లో కొత్త పోస్టుల భర్తీకి అధికారులు ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడం వంటి విషయాలపై రైల్వే జీఎం ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరణ కోరారు. కాజీపేటలో 709 మంది ఉద్యోగుల సంఖ్యకు కేవలం 526 మంది ఉద్యోగులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం కాజీపేట లోకో రన్నింగ్ స్టేషన్కు 184 కొత్త పోస్టింగ్లు మంజూరు చేసినప్పటికి, పోస్టుల భర్తీకి అధికారులు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని, దీని వల్ల ఉన్న ఉద్యోగులపై అధిక భారం పడుతుందని వరంగల్ ఎంపీ కడియం డా. కడియంకావ్య రైల్వే జిఎం కు వివరించారు. ఇప్పుడు కీలకమైన కోచింగ్ క్రూ లింక్లను రైల్వే అధికారులు బదిలీ చేయాలని నిర్ణయించుకున్నారని, జూలై 14, 2022న జరిగిన జాయింట్ కమిటీ సమావేశంలో రైల్వే అథారిటీ ఇచ్చిన హామీని ఉల్లంఘించి, కృష్ణా, ఎల్టిటి, కోణార్క్ మరియు గౌతమి ఎక్స్ప్రెస్ లను కాజీపేట నుండి విజయవాడ డిపోకు తరలిస్తున్నారని పేర్కొన్నారు. మంగళవారం నుండి ఈ ఎక్స్ ప్రెస్ లింకులను విజయవాడ నుండి ఆపరేట్ చేస్తున్నట్లు అందుకు సంబంధించిన ఛార్జ్ తయారు చేశారని తెలిపారు. గతంలో ఈ లింకును కాజీపేట డిపో వారే అప్ అండ్ డౌన్ రూట్లో నడిపే వారిని పేర్కొన్నారు. ఇప్పుడు ఈ నాలుగు క్రూ లింకులను మార్చకుండా యధావిధిగా కొనసాగించాలని రైల్వే జీఎంను ఎంపి కోరారు. అమృత్ భారత్ పథకం కింద వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అంతేకాకుండా కాజీపేట బస్టాండ్ ఏర్పాటుకు త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. గతంలో అధికారులతో కలిసి స్థలం పరిశీలన చేసినట్లు వెల్లడించారు. స్థల నిర్ణయం ప్రకటిస్తే వెంటనే బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత నిర్ణయాలతో కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. రైల్వే యూనియన్ తో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని ఎంపీ జిఎంను కోరారు.వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అభ్యర్థనల పట్ల రైల్వే జీఎం సానుకూలంగా స్పందించారు. వరంగల్ ఎంపీ కోరినట్లు డివిజన్ ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా, కాజీపేట ప్రాముఖ్యతను తగ్గకుండా రైల్వే సమస్యలను పరిష్కరిస్తామని రైల్వే జీఎం తెలిపారని ఎంపీ వివరించారు. మూడు రోజుల్లో రైల్వే యూనియన్ తో సమావేశమై వారి సమస్యలు పరిష్కరిస్తామని రైల్వే జీఎం తెలిపారని అన్నారు. సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తో పాటు ఎంపీలు రఘురాం రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



### వివిధ దేశాల సుందరీమణులు పాల్గొనే కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

#### రామప్పలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్

ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ సూర్య :వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు మే 14న ములుగు జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్నిఏర్పాట్లు పూర్తిచేసి కార్యక్రమం విజయవంతంగా సాగే విధంగా అధికారులు కృషి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర సూచించారు. బుధవారం ములుగు జిల్లావెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం లోని రామప్ప దేవాలయం, హరిత హోటల్, ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లలో జరుతున్న పనులను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రాజధాని హైదరాబాద్ నగరంలో నిర్వహించే ప్రపంచసుందరీ పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీ మణులు హైదరాబాద్ నుండి ములుగు జిల్లా పర్యటనలో భాగంగా రామప్ప దేవాలయంను సందర్శించనున్న నేపథ్యంలో రామప్ప పరిసర ప్రాంతాల్లో స్వాగత ఆర్చ్, ఆలయంను లైటింగ్ తో సుందరీకరించి,గ్రీనరీ పెంచాలని,స్వాగత ఏర్పాట్లు, కాకతీయుల కట్టడాలను ప్రపంచ వ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని,రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరిపోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరి మణులను పర్యాటక ప్రాంతాలకు తీసుకు రావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్ర మాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రపంచానికి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం చారిత్రక విశేషాలను తెలియజేసేందుకు లభించిన ఈ అవకాశాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లు పకడ్బం దీగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు ఆర్డీఓ వెంకటేష్, పర్యాటక అభివృద్ధిసంస్థ అధికారులు, పురావస్తుశాఖ అధికారులు, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మండల అధికారులు,షో,బోట్ ఈవెంట్ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ,ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన వెరిఫికేషన్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన లబ్ధిదారులను ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసిన నివేదికల ననుసరించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఎంపీడీవోలు, ఎ.ఈ, ఏ.ఓ., ఎంపీవో లను టీం గా ఏర్పాటు చేసిన బృందానికి పర్యవేక్షణ అధికారిగా మండలాల ప్రత్యేక అధికారులుగా ఉంటారని, జిల్లాలోని 11 మండలాలతో పాటు మున్సిపాలిటీలను కలిపి మొత్తం 86 మంది వెరిఫికేషన్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియ ఏప్రిల్ 30 వరకు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలని పేర్కొన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమారక్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు.వేసవి వడగాలుల దృష్ట్యా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉపాధి పనులు మరే ఇతర పనులకు వెళ్ళే అవకాశం ఉన్నందున వెరిఫికేషన్ టీం లబ్ధిదారులు ఇంటివద్ద ఉన్న సమయంలో వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ వెరిఫికేషన్ టీం లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లు ఐడి కార్డ్స్, క్యాప్స్ అందజేశారు సమావేశంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యా రాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, జడ్పి సీఈవో రాం రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, హౌసింగ్ పిడి గణపతి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసూన రాణి, జిల్లా అధికారులు, ఎంపీడీవో, ఎంపీవోలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.









## భూ సమస్యల సత్వర పరిష్కారానికి రూపొందించిన

# భూభారతి చట్టం చారిత్రాత్మకం



పర్వతగిరి ,ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చిన చట్టం భూభారతి చట్టమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజుఅన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని పిఏసీఎస్ భవనంలో బుధవారం రైతులు, ప్రజలకు నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు ముఖ్య అతిధులు గా హాజరైనారు. ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గ దర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు మాట్లాడు తూ భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చారని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడు తుందని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే సదుద్దేశంతో భూ భారతి పోర్టల్ను తీసుకొచ్చామని తెలిపారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు

### నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై పర్వతగిరి లలో జరిగిన అవగాహన సదస్సులలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు

దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ధరణి పోర్టల్ తీసుకు రావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో గ్రామ పరిపాలన అధికారులను ప్రభుత్వం నియమిస్తుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించనుందని అన్నారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను రైతులు, ప్రజలకు తెలియజేసేందుకు జిల్లాలో అన్ని మండలాల్లో ప్రతిరోజు రెండు మండలాల చొప్పున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని



అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా నూతన చట్టం, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులో పర్వతగిరి మండలాలలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజల భూ సమస్యలకు సంబంధించిన సందేహాలను రెవిన్యూ అధికారులు నివృత్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా నీటిపారుదల అధికారి శంకర్, జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు గౌస్ హైదర్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ లు విజయ్, వెంకటస్వామి, ఎంపిడివో లు వెంకటరమణ, శంకర్, పిఏసీఎస్ చైర్మన్లు గొర్రె దేవేందర్, మనోజ్ గౌడ్ స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని

# లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

పర్వతగిరి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియాని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట శాసన సభ్యులు కెఆర్ నాగరాజు అన్నారు. బుధవారం పర్వతగిరి మండల కేంద్రం లో చెనిమాల పుష్ప నర్సయ్య ఇంట్లో జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు భోజనం చేశారు. అన్నదాత





సుఖీభవ అని దీవిస్తూదంపతులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చీరను బహుమానంగా అందజేయగా ఎమ్మెల్యే ఇంటి ఆడపడుచుల కట్నం పెడు తూ వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పేదల కోసం మహ త్తరమైన పథాకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్నబియ్యాన్ని సరఫరా చేస్తు న్నామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలుస్తుందన్నారు. సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చూడాలని అధికారు లను ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



### ఇసుక ర్యాంపుకు అక్రమంగా గ్రావెల్ తరలింపు

### పర్మిషన్ ఉందంటూ బుకాయింపు

### పర్మిషన్ లెటర్ చూపించండి అంటే ఉన్నత అధికారులని అడగండి అంటూ అధికారుల సూచన

వాజేడు ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలో గ్రావెల్ మాఫియా రెచ్చిపోతుంది ఆడిందే ఆట పాడిందే పాటగా అధికారుల అండదండలతో లేని పర్మిషన్ సృష్టిస్తూ పర్మిషన్ ఉన్న అంటూ భూకాయిస్తూ గ్రావెల్ ఇసుక ర్యాంపు అక్రమంగా తోలుతూ పబ్బం కలుపుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్మిషన్ ఉందంటూ బుకాయిస్తున్న గ్రావెల్ మాఫియా కు చెక్కు పెట్టే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు. పర్మిషన్ లెటర్ అడిగితే ఉన్నతాధికారులను అడగాలని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉంది అంటే చేనే కంచెను వేసే విధంగా పరిపాలన కనిపిస్తోంది ఇకనైనా అధికారులు ఇసుక ర్యాంపులకు తొత్తులుగా కాకుండా ప్రభుత్వ ఆదాయానికి చేకూర్చే విధంగా అధికారులు ఉండాలంటూ మండల ప్రజలు కోరుతున్నారు



## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

### పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

మల్హార్, ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ సూర్య : రైతులు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర కొనుగోలు కేంద్రాల ద్వారా కల్పిస్తుందని పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచర్ల, పెద్దతూండ్ల, అడ్వాలపల్లి, దుబ్బపేట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్యాడి క్లీనర్స్ లేదా తూర్పాల చేసిన తర్వాత తేమ శాతం 17 మించకుండా వచ్చిన తర్వాత కొనుగోలు చేయడం జరుగుతుందని సూచించారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్కా సూర్య ప్రకాష్ రావు, ఫాక్స్ డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు, కో ఆప్షన్ మెంబర్ మెరుగు రాజయ్య, తాజా మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు, తాజా మాజీ సర్పంచ్ రాజు నాయక్, నాయకులు బానోత్ కిషన్ నాయక్, కేసారపు చంద్రయ్య, కాటారం యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్, పుప్పాల రాజు, అడ్వాల శ్రీనివాస్, మహేష్, వ్యవసాయ అధికారులు, రైతులు, హమాలీలు, పిఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

### సత్యనారాయణ నిరుద్యోగ

## యువతకు స్ఫూర్తిదాయకం

### హెచ్ ఎమ్ దేసు సతీష్ కుమార్

### జూనియర్ లెక్చరర్ కు ఘన సన్మానం



గణపురం రూరల్ ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తూ, తన కృషి, పట్టుదలతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ద్వారా జూనియర్ లెక్చరర్గా ఉద్యోగం సాధించిన వేణవంక సత్యనారాయణ నిరుద్యోగ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని హెచ్ ఎమ్ దేసు సతీష్ కుమార్ అన్నారు. సత్యనారాయణ జూనియర్ లెక్చరర్గా మెదక్ జిల్లాలో తన కొత్త ఉద్యోగ బాధ్యతలను చేపట్టిన సందర్భంగా బుధవారం పాఠశాలలో తోటి ఉపాధ్యాయులు, సిబ్బంది ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సతీష్ కుమార్ మాట్లాడుతూ వేణవంక సత్యనారాయణ తన విధులను నిర్వర్తిస్తూనే, టీజీపీఎస్సీ పరీక్షలకు కఠినంగా సన్నద్ధమై ఈ ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించారని, ఆయన విజయం మా పాఠశాలకు గర్వకారణమని కొనియాడారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ సత్యనారాయణ విజయం గణపురం ప్రాంతంలోని యువతకు ఆదర్శంగా నిలిచారని, ఆయన కొత్త పాత్రలో మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్యనారాయణను శాలువాతో సత్కరించి, స్మారక చిహ్నాలను అందజేశారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ, తన విజయానికి పాఠశాల సహకారం, సహ ఉపాధ్యాయుల ప్రోత్సాహం, కుటుంబ సభ్యుల మద్దతు మరచిపోలేనిదని, నేను ఈ విజయాన్ని నా తల్లిదండ్రులకు, గురువులకు, స్నేహితులకు అంకితం చేస్తున్నానని ఉద్వేగభరితంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్వో బర్ల స్వామి, ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, తిరుపతి, హేమలత, ముస్తాఖ్, దేవేందర్, సదానందం, పీడీ సరిత తదితరులు పాల్గొన్నారు.

## టేకులగూడెం ఇసుక ర్యాంపు

# పనులను నిలుపుదల చేయాలి

### దౌర్జన్యానికి పాల్పడుతున్న రేసింగ్ కాంట్రాక్టర్

### పంట పొలాలను నాశనం చేస్తున్న కాంట్రాక్టర్

వాజేడు ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని టేకులగూడెం ఇసుక క్వారీ సొసైటీ సభ్యులను రేసింగ్ కాంట్రాక్టు భయభ్రాంతులకు గూర్చేస్తున్నాడని అంతేకాకుండా దౌర్జన్యానికి పాల్పడుతూ అక్కడ చుట్టుపక్కల ఉన్న రైతుల పొలాలను ఎటువంటి అనుమతి లేకుండా పనులు చేస్తూ ఇసుక ర్యాంపు కావలసిన రోడ్డు నిర్మాణం చేస్తున్నాడని దానివలన పంట పొలాలు పూర్తిగా నాశనం అయిపోతున్నాయని చెప్పినప్పటికీ పట్టించుకోకుండా పనులు చేపడుతున్నాడని మీడియా ముఖం గా ఆవేదన వ్యక్తం చేశారు.ఆ గ్రామంలోని ప్రజలంతా కలిసి అక్కడ పని చేస్తున్న జెసిబిలను అడ్డుకున్నారు. అనంతరం నినాదాలు చేస్తూ తమకు ఉపాధి కల్పించాలని ఉపాధి కల్పించకుండా యంత్రాల సహాయంతో ఇసుక క్వారీ పనులను చేస్తున్నారని దానివల్ల మా గ్రామ ప్రజలు పొందే ఉపాధిని మరియు ఆదాయాన్ని కోల్పోతున్నా మని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ రేసింగ్ కాంట్రాక్టర్ దౌర్జన్యాలకు మోసపూరిత వాగ్దానాలకు



చెక్కుపెట్టే విధంగా చూడాలని లేని పక్షంలో రోడ్డుమీదికి రావలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. చీటికిమాటికి పోలీస్ స్టేషన్కు పిలిపిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లుగా వారు ఆరోపిస్తున్నారు.





## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడిని ఖండిస్తూ

# హసన్పర్తిలో బీజేపీ క్యాండిల్ ర్యాలీ

– అమరులకు నివాళులు అర్పించిన నేతలు హసన్పర్తి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ (సూర్య): జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాద దాడిలో 27 మంది అమాయక ప్రజలు, ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్రంగా స్పందించిన భారతీయ జనతా పార్టీ, హసన్పర్తి మండలంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, అమరులకు నివాళులు అర్పించే ఉద్దేశంతో హసన్పర్తి మెయిన్ సెంటర్ వద్ద బుధవారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరై తాను మాట్లాడుతూ,జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడి మన దేశ భద్రతపై జరిగిన దారుణమైన దాడి అని అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులకు ఇది చిన్నగానైనా మన నివాళి. వారి త్యాగాలు వృథా కావు. మనం జాతీయ ఐక్యతతో, శాంతియుతంగా, దేశభక్తితో వారి స్ఫూర్తిని నిలుపుకోవాలి. ఉగ్ర





వాదాన్ని తుదముట్టించే శక్తి మన ప్రజల ఐక్యతలో ఉందన్నారు.ఈ కార్యక్రమాన్ని బీజేపీ హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి గారు, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, అనుమండ్ల విద్యాసాగర్, పలువురు పార్టీ నాయకులు, మండల కార్యకర్తలు, మహిళా మోర్చా, యువమోర్చా సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు, యువత, సంఘసేవకులు చేతుల్లో క్యాండిల్స్ పట్టుకొని అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా 'అమర వీరులకు వందనాలు', 'భారత మాతాకీ జై', 'ఉగ్రవాదాన్ని నిర్మూలించాలి' వంటి నినాదాలు మార్మోగాయి. కార్యక్రమం ముగింపు సందర్భంగా రెండు నిమిషాల మౌనప్రార్థన చేసి, అమరుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# భూ భారతి చట్టం రైతుల

# భూ హక్కులను కాపాడే చట్టం



### భూ భారతి దేశానికే దిక్సూచి

### స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

రఘునాథ్ పల్లి, ఏప్రిల్ 23 ,మేజర్ న్యూస్ సూర్య: భూభారతి చట్టం రైతుల భూ హక్కులను కాపాడే చట్టమని స్టేషన్ ఘ న్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి చట్టం మీద ఏర్పాటు చేసిన అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, వాటి ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఇప్పుడు అలాంటి సమస్యలు తలేత్తకుండా రైతుల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు వెల్లడించారు. పేద రైతులకు న్యాయం జరిగే విధంగా అత్యంత పారదర్శకంగా రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ 18లక్షల ఎకరాలకు సంబందించిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. భూ విస్తీర్ణంలో మార్పులు, మిస్సింగ్ సర్వే నంబర్, సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు. ప్రతి



వ్యక్తి ఆధార్ ఉన్నట్లుగా ప్రతి భూమికి భూదార్ అనే యూనిక్ నంబర్ ఇచ్చి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేయనున్నట్లు చెప్పారు. జూన్ 2 నుండి ఆన్ లైన్ లో భూభారతి చట్టం రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి రానున్నట్లు వెల్లడించారు.అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ భూముల విషయంలో రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పడవద్దనేది ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందన్నారు . క్షేత్ర స్థాయిలో నెలకొన్న భూ సమస్యలకు భూ భారతి ద్వారా శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ధీర్ఘకాలికి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి దోహద పడుతుందన్నారు. రైతులకు తమ భూముల విషయంలో అభద్రతా భావానికి తావులేకుండా మున్ముందు ప్రతీ గ్రామం లోని భూముల వివరాలన్నీ ఆన్లైన్ లోనే కాకుండా అఫ్ లైన్ లో కుడా భద్రపరచడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డివో , తహసీల్దార్, రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర మూకల దుర్మార్గాన్ని సమిష్టిగా ఖండించాలి

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి

గోవిందరావుపేట, ఏప్రిల్ 23 (మేజర్ న్యూస్ సూర్య): జమ్మూ కాశ్మీర్ పెహల్గాం లో జరిగిన ఉగ్రమూకల దుర్మార్గాన్ని ప్రతి ఒక్కరు ముక్త కంఠంతో ఖండించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని పసర గ్రామంలో బుధవారం జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గావ్ ప్రాంతంలో ఉగ్ర మూకలు దాడి దేశమంతా ఏకతాటిపై ఖండించాలని ఉగ్రవాదుల జరిగిన ఉగ్రవాదుల మారణ హోమం పై నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. దేశంలో ఉగ్రవాదులను అంత మొందించాలని, కోరుతూ భారత్ మాతాకీ జై అని నినాదలతో గ్రామంలో కొవ్వొత్తుల శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ములుగు జిల్లా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం తక్షణమే ప్రతీకార చర్య తీసుకుంటుందని, ఉగ్రవాదులను ఎరివేసేందుకు సమగ్ర చర్యలు చేపడుతుందని అన్నారు. ఉగ్ర దాడులను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని, హిందువులపై జరిగిన ఈ దాడిని హిందూ బంధువులందరూ ముక్త కంఠంతో ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తక్కెళ్ళపల్లి దేవేందర్ రావు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు, ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు రాంబాబు, బిజెపి జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు మార్గ సతీష్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ, కర్ర



సాంబశివరెడ్డి, పసుల బాబురావు, మధు, వలపదాసు రవిశంకర్, మురళి, రామకృష్ణ, సమ్మయ్య ,ధర్మారావు సాంబయ్య సంసూద్ రాజన్న నాయక్ వెంకటరామయ్య, బజారు క్రాంతి కుమార్, బైరి అశోక్, సామ అశోక్, చామర్తి రమేష్, సామ మల్లారెడ్డి, సత్యనారాయణరెడ్డి, మురళి, శ్రీనివాస్, పెట్టి చెన్నయ్య, వల్లూరి సుబ్బారావు, వ్యాపారస్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రజతోత్సవాన్ని విజయవంతం చేయాలి

### మాజీ జెడ్పీటీసీ సభ్యులు గోనె శ్రీనివాస్ రావు



మల్హార్, ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ సూర్య :ఈ నెల 27 న బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన చలో వరంగల్ రజతోత్సవ సభను గ్రామ గ్రామం నుండి ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి బారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బుధవారం మాజీ జెడ్పీటీసీ సభ్యులు గోనె శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని మల్లారం, వల్లెంకుం ట,ఎడ్లపల్లి గ్రామాల్లో బహిరంగ సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్,బీఆర్ఎస్ మండల నాయకులు ఎండి తాజోద్దిన్, వాల యాదగిరి రావు, మండల సోషల్ మీడియా ఇంచార్జి అక్కినవేని సుమన్,బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సిగ్నల్ జంక్షన్ లలో నీడతెరల ఏర్పాటు

### హన్మకొండ, వరంగల్ ప్రాంతాల్లోని

### ముఖ్య కూడళ్లలో ఏర్పాటు



వరంగల్ టౌన్, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ సూర్య; బల్దియా పరిధి లోని ప్రధాన కూడళ్లలోని సిగ్నల్ జంక్షన్ లలో కమిషనర్ ఆదేశం మేరకు నీడ తెరలను ఏర్పాటు చేస్తున్నట్లు బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం నేపథ్యం లో సిగ్నల్ జంక్షన్ లు గల ప్రాంతాల్లో సిగ్నల్ పడినపుడు వాహనదారులు గ్రీన్ సిగ్నల్ వచ్చేవరకు వేచి ఉండాల్సి వస్తుందని, వేసవి ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయి కి చేరుకునే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యం లో తాత్కాలిక ఉపశమనం కోసం బల్దియా పరిధి హన్మకొండ ప్రాంతం లోని ప్రధాన కూడళ్ళ ఐన అదాలత్ జంక్షన్, పోలీస్ హెడ్ క్వార్టర్ జంక్షన్ అశోక జంక్షన్ ములుగు రోడ్ జంక్షన్ కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ తో పాటు వరంగల్ లోని కాశిబుగ్గ, పోచమ్మ మైదానం జంక్షన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అన్నారు.



# యాత్రికులపై దాడి చేసిన ఉగ్రవాదులను శిక్షించాలి

### దేశ ఐకమత్యాన్ని చూసి ఓర్వలేక ఉగ్ర దాడి

### ఉగ్ర దాడికి నిరసనగా పరకాలలో

### ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి

### దాడిలో మృతి చెందిన యాత్రికుల కోసం కొవ్వొత్తుల ర్యాలీ



పరకాల, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ సూర్య: జమ్ము కాశ్మీర్ పహల్గం లో యాత్రికులపై దాడి చేసి చంపి, గాయపరిచిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ , డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, డాక్టర్ ప్రెసర్ విజయచందర్ రెడ్డి లు డిమాండ్ చేశారు. బుధవారం పరకాల పట్టణ బిజెపి అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధంతోపాటు యాత్రికుల మృతికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళి ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఐకమత్యాన్ని చూసి జీర్ణించుకోలేక ఉగ్రవాదులు దాడులకు తెగ పడుతున్నారని వీరిని ఉపేక్షించకుండా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఒక భారతదేశం నుండి కాకుండా ప్రపంచ నాలుగు మూలల నుండి అమర్నాథ్ యాత్రకు వచ్చిన భక్తులపై దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. వేరే దేశాల్లో దాడి చేస్తే భారతదేశంలో కొంతమంది నిరసన చేస్తారని , మన దేశ పౌరులపై ఉగ్రవాదులు దాడి చేస్తే ఇప్పటివరకు ఎవరు కూడా ఖండించకపోవడం బాధాకరమని అన్నారు. ఉగ్రవాదుల్ని బిజెపి ప్రభుత్వం ఏరి వేస్తుందని, యాత్రికులపై దాడి చేసిన ఉగ్రవాదుల్ని ప్రధాని నరేంద్ర మోడీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని గుర్తు చేశారు. భారతదేశ ఐకమత్యాన్ని కాపాడేందుకు నరేంద్ర మోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అప్పుడప్పుడు ఇలాంటి ఉగ్ర మూకలు హిందువులపై దాడి చేస్తున్నారని ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. యాత్రికుల ఆత్మ శాంతించాలని కోరుతూ పరకాల పట్టణంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ పురోహిత్ జయంతి లాల్, మాజీ కౌన్సిలర్ కొలను పాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, రూరల్ మండల అధ్యక్షులు కాసాగాని రాజ్ కుమార్ నడి కూడా మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, నాయకులు, చందుపట్ల రాజేందర్ రెడ్డి, వెనిశెట్టి శారద, మార్త రాజభద్రయ్య, దగ్గు విజేందర్ రావు, ఎర్రం రామన్న,, మార్త బిక్షపతి, బండి రవి, నారాయణ దాసు, కుక్కల విజయ్ కుమార్ ,పాలకుర్తి తిరుపతి, కానుగుల గోపీనాథ్, మారేడు గుండ్ల భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, కుంట మల్ల గణేష్, ముత్యాల దేవేందర్ గాజుల రంజిత్ ,పైండ్ల రంజిత్, రంగా నరేష్ బీరం రాజిరెడ్డి మరాటి నరసింహారావు, కందుకూరి గిరి ప్రసాద్ , మధుకర్, రామకృష్ణ, కామ సతీష్, తాడిశెట్టి సారంగపాణి, గునిగంటి రఘుపతి , ఉడుత చిరంజీవి, ఆకుల రాంబాబు, ఆకుల రాజేందర్, ఆర్పి సంగీత, భద్రయ్య,బిజెపి బూత్ అధ్యక్షులు రూరల్ మండల, నడి కూడా మండలం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,






## భద్రకాళి చెరువు పూడికతీత లో మరింత వేగం పెంచండి

### కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే

### క్షేత్రస్థాయిలో పూడికతీత పురోగతిని పరిశీలించిన విసి



హనుమకొండ, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ సూర్య: భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో మరింత వేగం పెంచాలని కుడా వైస్ చైర్మన్, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారు లను ఆదేశించారు. బుధవారం భద్రకాళి చెరువులో కొనసాగుతున్న పూడికతీత పనులను క్షేత్రస్థాయిలో వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో మూడు లక్షల క్యూబిక్ మీటర్ల మేర పూడిక తీత లక్ష్యం కాగా ఇప్పటివరకు చెరువులో రెండు లక్షల క్యూబిక్ మీటర్ల డిసిల్టేషన్ చేయడం జరిగిందని అధికారులు వైస్ చైర్మన్ కు వివరించగా, పనుల్లో మరింత వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కూడా ప్రాజెక్టు అధికారి అజిత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.



### ఆర్టీసీ ప్రాంగణంలో ప్రమాదాలు జరిగితే

## డిపో మేనేజర్ బాధ్యత వహించాలి

### ప్రణాళిక లేకుండా నిర్మిస్తున్న మిల్క్ పార్లర్

### ఆర్టీసీ బస్సుకు వినతి పత్రం అందజేసిన సీనియర్ సిటిజన్



పరకాల ,ఏప్రిల్ 23 , మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎంట్రన్స్ లో ప్రణాళి కలు లేకుండా ఆర్టీసీ తమ సొంత నిర్ణయాలతో మిల్క్ పార్లర్ ను నిర్మిస్తుందని ఈ నిర్మాణంతో రాబోయే రోజుల్లో ప్రయాణికులకు, ప్రజలకు తీవ్ర ప్రమాదలు జరిగే అవకాశం ఉందని పరకాల పట్టణ సీనియర్ సిటిజన్ మార్త బిక్షపతి తెలిపారు. బుధవారం ఆర్టీసీ బస్సుకు వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు .ఈ సందర్భంగా మార్త బిక్షపతి మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులు సరైన ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. మిల్క్ పార్లర్ ను బస్టాండ్ లోపల ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లితే వినతిపత్రం తీసుకోకుండా తనకిష్టమైనట్టుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పరకాల పట్టణంలో ఎప్పుడైనా ప్రమాదాలు జారితే ఆ ప్రమాదాలకు ప్రస్తుతం ఉన్న డిపో మేనేజర్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ నిర్మాణం లో డిపో మేనేజర్ కు ఉన్న శ్రద్ధ ఏమిటో ఆర్టీసీ ఉన్నతాధికారులు విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. త్వరలో పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ పై అధికారులకు ఫిర్యాదులు చేస్తానని తెలిపారు. డిపో మేనేజర్ వినతిపత్రం తీసుకోకపోవడంతో పరకాల బస్టాండ్ లో ఆర్టీసీ బస్సుకు వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపినట్లు బిక్షపతి తెలిపారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలి

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

## కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



మండలంలో మూడు చోట్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

గణపురం రూరల్ ఏప్రిల్ 23 ఏప్రిల్ మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు₹ రైతులకు సూచించారు. బుధవారం సాయంత్రం గణపురం మండల కేంద్రంతో పాటు రవినగర్ ,జంగుపల్లిగొల్లపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అదేవిధంగా, గత ప్రభుత్వంలో దళితులకు మూడెకరాల భూమి, దళితుడిని సీఎం చేస్తానని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని.. ఇలాంటి అనేక హామీలను ఇచ్చి పదేళ్లు ప్రజలను మోసం చేసిందని ఎద్దేవా చేశారు. ఇంతకీ ఇరవై ఐదేళ్ల ఉత్సవాలు టీఆర్ఎస్ పార్టీకా? తెలంగాణ పదాన్ని తీసేసిన బీఆర్ఎస్ పార్టీకా? అని ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటసివిల్ సప్లై డీఎం రాములుతహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, వ్యవసాయ శాఖ ఏవో ఐలయ్య పిఏసిఎస్ చైర్మన్ లు గండ్ర సత్యనారాయణ రెడ్డి, కన్నబోయిన కుమార్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా పిఏసిఎస్ వైస్ చైర్మన్ సిరిగి నేని బాబురావు, మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, చెల్పూర్ మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశ్వర్లు, సూర్యనేని సంపత్ రావు, పోశాల మహేష్ గౌడ్, ఓధాకర్ తదితరులు పాల్గొన్నారు.






## ఉగ్రదాడికి నిరసనగా బీజేపీ శాంతి ర్యాలీ



గీసుగొండ ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య)జమ్మూ కాశ్మీర్ పహల్గంలో జరిగిన ఉగ్రవాద దాడిలో మరణించిన పర్యటకులకు శ్రద్ధాంజలి తెలుపుతూ వారి ఆత్మ శాంతి చేకూర్చాలని కోరుతూ ధర్మారం రైల్వే గేట్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు బీజేపీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు,దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులకు కఠినశిక్ష పడాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న రామ్రప్రసాద్ ,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికొప్పుల రాంబాబు,జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోదాసి అశ్విని కుమార్,జిల్లా సీనియర్ నాయకులు అరే కుమార స్వామి,సుంకరి రాజు,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ల్యాద రాజేష్,డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతల శ్రీనివాస్,వేణు,డివిజన్ సీనియర్ నాయకులు సభవత్ నాగరాజు గారు, సభవత్ గణేష్ ,భూత్ అధ్యక్షులు రాజేష్ ,మంద కుమార స్వామిరాజేష్, స్థానిక నాయకులు,మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఆత్మ గౌరవ పాదయాత్రకు జిల్లా నేతల సంఘీభావం

గణపురం రూరల్ ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ సూర్య:ముదిరాజ్ ఆత్మ గౌరవ పాదయాత్రకు జిల్లా నేతలు బుధవారం ములుగు జిల్లా మల్లంపల్లి వద్ద సంఘీభావం తెలిపారు. తెలంగాణ ఆరాధ్య దేవతలైన శ్రీ మేడారం సమ్మక్క సారాలమ్మ ల సన్నిధి నుండి దర్శించుకొని ఈ నెల 18 శుక్రవారం ముదిరాజ్ ల పట్ల జరుగుతున్న వివక్ష విద్య ఉద్యోగ ఉపాధి ఆర్థిక సామజిక రంగాల్లో ప్రభుత్వం చూపుతున్న వైఖరికి బి సి – డి నుండి బి సి –ఏ కు మారుస్తానని హామీ నెరవేర్చక పోవడం పట్ల నిరసన తెలుపుతూ 'తెలంగాణ ముదిరాజ్ సమాజ్ సంఘం అధ్యక్షులు' దారం యువరాజ్ ముదిరాజ్ చేపట్టిన పాదయాత్రకు సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లిము దిరాజ్ మహాసభ అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం స్వామి ముదిరాజ్ జిల్లా నాయకులు మాల రవి ఆకుల దామోదర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాన న్యాయమూర్తి ని కలిసిన జిల్లా ఎస్పీ



మహబూబాబాద్, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు సెషన్స్ జడ్జి మొహమ్మద్ అబ్దుల్ రఫీని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ న్యాయమూర్తి కి శుభాకాంక్షలు తెలిపారు. మరియు జిల్లాకు సంబంధించి శాఖ పరమైన కొన్ని అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ సరవయ్య, డీసీఆర్బి సీఐ సత్యనారాయణ, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ జీనాథ్ కుమార్,కోర్ట్ డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

## మూడు తులాల బంగారం,రెండు సెల్ ఫోన్ లు చోరీ

### - బాధితురాలు పిర్యాదు, కేసునమోదు దర్యాప్తు

### - దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు

దంతాలపల్లి,ఏప్రిల్ 23,(సూర్య న్యూస్)మండల లోని పంతులు తండాలో బుధవారం రోజున మూడు తులాల పుస్తెల తాడు, రెండు సెల్ ఫోన్ లు చోరీ కి గురి అయినట్లు దంతాలపల్లి చేస్సై పిల్లల రాజు తెలియ జేశారు ఆయన తెలిపిన వివరాలల్లోకి వెళితే బానోత్ మమత భర్త శేఖర్,23 గ్రామము పంతులు బీరిశెట్టిగూడెం ఫిర్యాదు ఏమనగా తను రోజున రాత్రి తమ ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో పాటు ఆరుబయట పడుకోగా మధ్య రాత్రి అనగా మంగళవారం రోజున తెల్లవారుజామున . సమయంలో రెండు గంటల కు గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి వారి ఇంట్లోకి వచ్చి మమత మెడలోని మూడు తులాల బంగారు పుస్తెల తాడు మరియు వారి పక్కనే ఉన్న రెండు మొబైల్ పొన్స్ మొత్తంఒక లక్ష పదివేల రూపాయల విలువ కలవి దొంగ తనం చేసినారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలియ జేశారు

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : ఏపిఎం దేవానంద్



భీమదేవరపల్లి, ఏప్రిల్ 23(మేజర్ న్యూస్ సూర్య):డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏపీఎం దేవానంద్ అన్నారు. జేఏసీ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర భీమదేవరపల్లి మండలంలో మూడవరోజు కొనసాగింది. బుధవారం మండలంలోని మల్లారం, రసూల్ పల్లి, ధర్మారం, చంటయ్యపల్లి, కొత్తకొండ గ్రామాలకు చేరుకుంది. యాత్రలో పాల్గొన్న ఏపీఎం దేవానంద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, వీటికి అలవాటు పడితే ఆర్థికంగా, ఆరోగ్య పరంగా అనేక ఇబ్బందులు తప్పవని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరు నడుం బిగించాలన్నారు. చదువుకునే వయస్సులో యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. మత్తు పదార్థాలు ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తూ ఎంతో మంది జీవితాలు మధ్యంతరంగా ఆగిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కవ్వా లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, చెప్యాల ప్రకాష్, ఎదులాపురం తిరుపతి, మాజీ సర్పంచ్ గూడెం రాజిరెడ్డి, గాండ్ల పద్మ, కోడూరి శ్రీదేవి, కుమారస్వామి, రేణిగుంట్ల బిక్షపతి, సీసీ సదానందం, వేముల జగదీష్, ఎర్ర కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# దాట్ల ప్రాథమిక పాఠశాలలో... ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





దంతాలపల్లి,ఏప్రిల్23:(సూర్య న్యూస్) మండలంలోని దాట్ల ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు మరియు ఫేర్వెల్ డే వేడుకలు ఉపాధ్యాయుడు స్థానిక చింతల సురేష్ మానస ఆర్థిక సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కొమ్మవరపు కృష్ణయ్య మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే అనేది విద్యార్థులకు ఒక మరపురానీ జ్ఞాపకంగా ఉంటుందని,అదేవిధంగా వాళ్లు ఇప్పటివరకు ప్రాథమిక పాఠశాలలో ప్రైమరీ విద్యను అభ్యసించి ఉన్నత తరగతికి వెళ్లడం జరుగుతుందని,కాబట్టి పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దాట్ల ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం అభినందనీయమని ఉపాధ్యాయుడు చింతల సురేష్ మరియు ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది. అదేవిధంగా తల్లిదండ్రులను ఉద్దేశిస్తూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. దాట్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె పాషా మాట్లాడుతూ ఐదో తరగతి విద్యార్థులకు తమ జీవితంలో ఒక మార్పురాని జ్ఞాపకంగా ఉండాలని ఈ గ్రాడ్యుయేషన్ డే ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో దాత చింతల సురేష్ మాట్లాడుతూ ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది సహజంగా డిగ్రీ పట్టా పొందిన వారికి ఏర్పాటు చేస్తారని, కానీ దాట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే అనేది 5వ తరగతి నుండి ఆరో తరగతి వెళ్లే విద్యార్థులకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాఠశాలలో ఇలాంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులలో ప్రభుత్వ పాఠశాల పట్ల నమ్మకం కలిగి ప్రభుత్వ పాఠశాలలలో చేర్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనిత, రవీందర్, కవిత, రత్నమాల, రామచంద్రు, అపర్ణ , తల్లిదండ్రులు ఉమా, లక్ష్మణ్ అంజయ్య, ఎల్లయ్య , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి..

### వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న



కేసముద్రం,ఏప్రిల్ 23 :కేసముద్రం మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న ఆధ్వర్యంలో పలు డిమాండ్లతొ కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో క్రాంతికి అందజేశారు. ఈ సందర్భంగా గొడిశాల వెంకన్న మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో కుటుంబ భారాన్ని మోస్తూ వివిధ గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేపిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలల నుండి వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని , పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, బీమా సౌకర్యం రూ.10 లక్షలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాల ని , కొత్త గ్రామ పంచాయతీలకు ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ కుమార్,దేవేందర్ లక్ష్మణ్,అనిల్,రమాదేవి, తార ,శ్రీను ,శేఖర్ లావణ్య, రాము,రజిత ,బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వికసించిన విద్యాకుసుమాలు.




హసన్పర్తి ,ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ (సూర్య). గత 17 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులతో హసన్పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టిస్తున్నదని, ఈ సంవత్సరం కూడా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం అభినందనీయమని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్ రావు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం వాసవి క్లబ్ హసన్ పర్తి అధ్వర్యంలో రాంకర్లను ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ సునిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. ఈ కళాశాలకు సకల సౌకర్యాలు సమకురుస్తున్నామని, ఇకముందు కూడా సాధ్యమైనంతలో సహాయ సహకారాలు అందిస్తామని, ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకుల కృషి అభినందనీయమని అన్నారు. కళాశాల అధ్వర్యంలో కూడా రాంకర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సంద్రు నాగేందర్, కార్యదర్శి చిదర పుర వర్ధన్, కోశాధికారి నాగమల్ల మాధవ శంకర్, జోన్ ఛైర్మన్ నాగమల్ల సుధీర్, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరి అప్పని శంకర్, వెలగందుల భీష్మనాదం కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## మిడ్ వెస్ట్ గ్రానైట్ క్వారీ ఆధ్వర్యంలో రూ.2,92,500 విలువైన కంప్యూటర్లు, డ్యూయల్ డెస్క్ బెంచ్ ల పంపిణీ...





కేసముద్రం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ (సూర్య): మిడ్ వెస్ట్ గ్రానైట్ క్వారీ తీగల వేణి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అర్పణ పల్లి పాఠశాలకు రూ.45 వేల విలువైన కంప్యూటర్, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల, జడ్పీ హైస్కూల్ కు రూ.90 వేల విలువైన రెండు కంప్యూటర్ల తో పాటు రూ.157500 విలువైన 35 డ్యూయల్ డెస్క్ బెంచెస్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైన్ మేనేజర్ మూల వినయేందర్ రెడ్డి, అకౌంట్స్ మేనేజర్ గౌండ్ల మల్లయ్య, హెచ్ ఆర్ ఎస్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పులిగిల్ల గ్రామంలో బడిబాట కార్యక్రమం



నడికుడ ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ సూర్య: నడి కూడ మండలంలోని పులిగిల్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు అంగన్వాడీ టీచర్లు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పబ్బ సరిత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు బడిబాట కార్యక్రమం చేపట్టారు . పులిగిల్ల గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునేలా ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి కర్రపత్రాలు ముద్రించి ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరిగింది. మన ఊరి మనబడిని కాపాడుకుందాం వంటి నినాదాలతో గ్రామమంతట తిరిగి విద్యార్థులను చేర్చుకునే కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నది, ఉచితంగా మధ్యాహ్న భోజనం, వారానికి మూడు కోడిగుడ్లు ,మూడు రోజుల రాగిజావ మరియు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత యూనిఫామ్ మరియు సృజనాత్మకతతో కూడిన, విలువలతో కూడిన విద్యను అందించడం జరుగుతున్నదని తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థి చదువు మాత్రమే కాకుండా ఆటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు వంటి సహ పాఠ్యాంశాలు లో విద్యార్థి అద్భుతమైన ప్రతిభను కనపరుస్తారని చెప్పడం జరిగింది. అందువలన ఉపాధ్యాయులు చేసిన కృషిని పాఠశాల అభివృద్ధికి తీసుకున్న చర్యలను దృష్టిలో పెట్టుకొని పులిగిల్ల ప్రాథమికోన్నత పాఠశాలలోనే మీ పిల్లలను చేర్పించాలని కోరడం జరిగింది. బడిబాట కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్, ఉమా, పద్మ ,కవిత, ఆదిలక్ష్మి, ప్రదీప్, రాజేష్, నిరోషా మరియు అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి, హేమలత, సూర్య కళ మరియు సూరమ్మ, సారమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది. బడిబాట కార్యక్రమానంతరం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డ్స్ మరియు కరపత్రాలు పంపిణీ చేసి విద్యార్థులు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించడం జరిగింది.

# దన్ రాజ్ స్మారక లక్కీ సీజన్ 2 జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు





గూడూరు ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలో బుధవారం రోజున మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ నూనవత్ రమేష్ నాయక్ కుమారుడు కీర్తిశేషులు నూనావత్ ధనరాజ్ స్మారకార్థం లక్కీ సీజనల్ 2 టోర్నీ జిల్లాస్థాయి కార్క్ బాల్ క్రికెట్ క్రీడోత్సవాలుకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన సొసైటీ చైర్మన్ చల్ల లింగారెడ్డి పెద్దలు గౌరవ డా ఏపూరి రవీందర్ రెడ్డి లో క్రికెట్ పోటీలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి సొసైటీ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి మహబూబాద్ కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘణపురం అంజయ్య మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కంకటి ఉప్పలయ్య గౌడ్ సీనియర్ నాయకులు నూనావత్ స్వామి జిల్లా నాయకురాలు ఐలబోయిన సమ్మక్క మండల నాయకులు కన్నబోయిన వెంకన్న బిజెపి మండల అధ్యక్షులు రాస మల్ల వెంకటేశ్వర్లు రాములు తండా మాజీ సర్పంచ్ గోదాసు వెంకన్న గుగులోతు లక్ష్మణ్ గూడూరు మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ దోమ ఉపేందర్ ఎండి రహీం బట్టు సారయ్య కమిటీ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సోలం వారి కుంటలో మట్టి దొంగలు.





### -లక్షలు గడిస్తున్న అధికారుల మౌనం.

### -అక్రమ మట్టి తవ్వకాలలో అధికారుల వాటా ఎంత...?

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఏప్రిల్ 23.బయ్యారం మండలంలో గత కొన్ని రోజులుగా కొంతమంది మీడియా ముసుగు వేసుకొని జెసిబిల సహాయంతో సొంత ట్రాక్టర్లతో ఇదేచ్ఛగా మట్టి,ఇసుక దందా కొనసాగిస్తూన్నారు. అక్రమ మట్టి తోవ్వకాల పై ప్రశ్నించే వారిపైనే దాడులకు ఉసిగొలుపుతూ గత కొన్ని రోజులుగా స్థానికులలో భయభ్రాంతులను సృష్టిస్తూ మాకు అడ్డు ఎవరూ లేరు మమ్ములను ప్రశ్నించే వారు లేరు.అధికారుల అండదండలు మాకు పుష్కళంగా ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి.అధికారుల అండతోనే ఈ తతంగం అంత జరుగుతుందా అని మండలంలోని ప్రజలు స్థానికులు చర్చని అంశంగా మారింది.వివరాల్లోకి వెళితే మండలంలోని బయ్యారం రెవిన్యూ పరిధిలో సోలెంవారికుంటలో గత కొన్ని రోజులుగా మట్టిని ట్రాక్టర్ల సహాయంతో తరలిస్తూ గృహం వినియోగదారులకు,రియల్ ఎస్టేట్ వ్యాపారుల స్థలాలకు అక్రమంగా మట్టి విక్రయాలను కొనసాగిస్తూ లక్షల గడుస్తున్నారు.ఇదంతా అధికారులకు తెలిసిన జరుగుతున్న వారి మీద చర్యలు తీసుకుంటే మా మీదికి ఏమైనా ఇబ్బంది కలుగుతుందేమో అని భయపడుతున్నారేమోనని ప్రజలు చేర్చించుకుంటున్నారు.కొంత మంది మీడియాను అడ్డుపెట్టుకొని మట్టినీ ఆక్రమంగా తరలిస్తున్న అధికారులు చూసి చూడనట్లు ఉండటంపై పలువురు పలు రకాలుగా చర్చిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి దొంగలను కట్టడి చేసిమట్టి తొలకాలకు ఉపయోగించిన వాహనాలను సీజ్ చేసి ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూడాలని అధికారులను పలువురు స్థానికులు కోరుకుంటున్నారు.ఇలాంటి మట్టి, ఇసుక అక్రమార్కులకు కొంతమంది అధికారుల అందదండలు ఉంటాడంతో ఈ అక్రమార్కులు యాదేచ్ఛగా జెసిబిలతో తవ్వకాలు చేస్తున్నారు. దీనిపై మండల తహసీల్దార్ బి.విజయ ను వివరణ కోరగా మండలంలో ఎవరికీ ఎలాంటి మట్టి తొలకాలకు అనుమతులు ఎవరికి ఇవ్వలేదని,ఎవరైనా అక్రమంగా మట్టి తరలిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే మాకు తెలపాలని కోరారు.మట్టి అక్రమార్కులు ఎంతటివరైన మా దృష్టికి తెస్తే వారెవరైనా ఉపేక్షించేది లేదని వారిపై రెవెన్యూ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 కూలీ ఇవ్వాలి..

### వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న...



కేసముద్రం, ఏప్రిల్ 23:కేసముద్రం మండలంలోని బెరువాడ గ్రామంలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి ఉపాధి హామీ కూలీలను సమావేశపరిచిన అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ప్రతిపక్ష రాష్ట్రాలలో ఉపాధి హామీ కూలీ పని దినాలు తగ్గించి కూలీలకు ఉపాధి లేకుండా చేస్తుందని అన్నారు. బిజెపి పరిపాలించే రాష్ట్రాల్లో అక్కడ పని దినాలు పెంచి మిగతా రాష్ట్రాల పై సవతి తల్లి ప్రేమ చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రధాని అంటే అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు.తన మిత్రపక్షమైనా బీహార్ లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్నికల లబ్ధి కోసం అక్కడ అధిక నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.ఎండ తీవ్రత బాగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలువకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు వారం రోజులలో కూలి డబ్బులు చెల్లించాలని గొడిశాల వెంకన్న సంబంధిత అధికారులను కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్



గూడూరు ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం మండల కాంగ్రెస్ కార్యదర్శి సూర గంగయ్య కుమార్తె వివాహానికి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న. గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి.మహబూబాబాద్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. బ్లాక్ కాంగ్రెస్ ప్రతినిధి మాజీ ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్.జిల్లా సహాయ కార్యదర్శి అరేం వీరస్వామి. ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్. మండల కాంగ్రెస్ నాయకులు రూప్ రెడ్డి వెంకట్ రెడ్డి.రాస మల్ల రాములు. తంగళ్ళపల్లి సునీల్. ఓర్సు రాజేందర్. పేరాల సురేందర్. పంజరబోయిన శ్రీను. గూడూరు టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు నాగరాజు.కుంచపు సాంబయ్య. రాచర్ల నాగయ్య.మండల యూత్ కాంగ్రెస్ నాయకులు చప్పట్ల రాము.షాజహాన్. బెజ్జం మధుకర్. అరకాల కళ్యాణ్. రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్ము కశ్మీర్ పెహల్గంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ



హనుమకొండ టౌన్, ఏప్రిల్ 23 ,మేజర్ న్యూస్ సూర్య, జమ్ము కశ్మీర్ పెహల్గంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ బాద్యులు అన్నారు. ఉగ్రదాడిని నిరసిస్తూ బుధవారం వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండ కాళోజీ జంక్షన్ లో ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులు అర్పిస్తూ కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సభ్య సమాజం ఈ దాడినీ తీవ్రంగా ఖండిస్తోందని,ఇది సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు.అమాయక ప్రజల పై జరిగిన ఉగ్రదాడి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, అమాయకుల ప్రాణాలు తీయడం పిరికిపందల చర్యగా భావిస్తున్నామన్నారు. ఉగ్రదాడులను ఖండిద్దాం, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అనే నినాదాలు చేసారు. కార్యక్రమంలో సంస్థ బాద్యులు మొహమ్మద్ సిరాజుద్దీన్, ఆచార్య సురేష్ లాల్,డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,ఆచార్య కొక్కొండ విజయబాబు, ఘంటా రామిరెడ్డి, డాక్టర్ కే అనితా రెడ్డి, పగడాల సరళ, కాజీపేట పురుషోత్తం, నిమ్మల శ్రీనివాస్,మహేందర్ సింగ్, గజవెల్లి రామ్ నర్సింహస్వామి, బిటవరపు శ్రీమన్నారాయణ, రెహమాన్, పిట్టల మధుసూదన్, నల్ల లక్ష్మీనారాయణ,సుఫియాన్,ఇనుగుర్తి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వేసవి సెలవులలో ప్రమాదాలకు దూరంగా ఉండాలి...




### చర్లపల్లి మాజీ సర్పంచ్ చాడ..

నడికుడ ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ సూర్య: నడిగూడెం మండలం చర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024- 25 విద్యా సంవత్సరం చివరి రోజు విద్యార్థులతో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని ప్రమాదాలకు దూరంగా ఉండాలని అన్నారు. 6 నుండి 9 తరగతులలో ప్రథమ స్థాయిలో స్థాయిలో నిలిచిన విద్యార్థులు మూడో తరగతి. శ్రీజ - నాలుగో తరగతి. సాత్విక్ - 8వ తరగతి.శ్రీశ్రీ వర్షన్ ఏడవ తరగతి హర్షవర్ధన్ - ఆరవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మాజీ సర్పంచ్ సర్పంచ్ ఒక్కొక్కరికి 500/- రూ చొప్పున ప్రోత్సాహక బహుమతు లను అందజేసారు..ప్రధానోపాధ్యాయులు మొదటి, రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థులకు బ్యాడ్జలను అందజేసినారు.

ఈ కార్యక్రమంలో . శ్రీనివాస్ రావు, . గోపి, . బాలాజీ . బేబిరాణి, .శ్రీనివాస్, . ప్రణతి, .శంకర్, మరియు . అభిరామ్ తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు రాజు దివ్య, బ్రహ్మం మొదలగు వారు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలి

### టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు గుండు సురేందర్

కేసముద్రం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ (సూర్య): వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని టిపిటిఎఫ్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రేషనలైజేషన్ చేస్తామనడాన్ని నిరసిస్తూ బుధవారం సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుండు సురేందర్ మాట్లాడుతూ.. రేషనల్లైజేషన్ పేరిట పాఠశాలల మూసివేత తగదని,ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒకరు చొప్పున ఉపాధ్యాయులను నియమించాలని,అన్ని పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు డిజిటల్ బోర్డులను సమకూర్చాలని,నూతన విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే విద్యా వ్యవస్థను సర్వసన్నద్ధం చేయాలని డిమాండ్ చేశారు.పదవీ విరమణలు పొందడం ద్వారా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్,ఎస్జీటీ పోస్టు చాలా ఖాళీ అయ్యాయని ఈ ఖాళీలను ఈ వేసవి సెలవుల్లోనే పదోన్నతుల ద్వారా పూర్తి చేయాలని, అనంతరం వెంటనే బదిలీలు చేపట్టాలని ఈ ప్రక్రియ మొత్తం వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని సూచించారు . రేషనలైజేషన్ పేరిట పాఠశాలల మూసివేత మానుకొని వాటిని బలోపేతం చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి



ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులతో పాటు ఒక ప్రధానోపాధ్యాయులు కచ్చితంగా ఉన్నప్పుడు మాత్రమే విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల పట్ల నమ్మకం కుదిరి తమ పిల్లల్ని పాఠశాలకు పంపిస్తారని,ఉపాధ్యా యుల సంఖ్య తక్కువగా ఉంటే పాఠశాలకు పంపించడానికి సుముఖంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీసం నర్సయ్య, సభ్యులు అప్పాల నాగరాజులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు.





హసన్ పర్తి, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ (సూర్య).గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగింది. కిండర్ గార్డెన్ విద్యను పూర్తి చేసుకుని ఫస్ట్ క్లాస్ కు వెళ్లిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, ప్రమోట్ పత్రాలను పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి అందజేశాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కిండర్ గార్డెన్ విద్యను పూర్తి చేసుకొని ప్రభుత్వపరంగా లెక్కించదగిన విద్యను ప్రారంభిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ.. వారిని ఆశీర్వదించాడు. అనంతరం కిండర్ గార్డెన్ విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం వెలుగటి కల్పనా రెడ్డి, ఎలుక రాజు సదానందం, గంజి బద్రీ నారాయణ రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, కిండర్ గార్డెన్ ఉపాధ్యాయునిలు ప్రత్యూష, విజిత, లాస్య లతోపాటు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.

## సంకల్పంతో చదివితేవిద్యను మించిన ఆయుధం లేదు

## యువమోర్చారాష్ట్రకార్యదర్శి మదన్లాల్

## ఇంటర్ ప్రథమ పరీక్ష ఫలితాలలో ముందున్న గిరిజన బిడ్డలు



మహబూబాబాద్, ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య) నామమాత్రంగా చదవకుండా సంకల్పంతో చదివితేవిద్యను మించిన ఆయుధం మరొకటి లేదనిబిజెపియువ మోర్చారాష్ట్ర కార్యదర్శి మదన్లాల్ అన్నారు. బుధవారంమండలంలోని రత్తిరాంతండా కి చెందిననిరుపేద గిరిజన బిడ్డలునిన్న వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించినవిద్యార్థులు సునీత (461),మహేష్ బాబు (462),యాకూబ్ 460 మార్కులు సాధించినందుకుయువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎంపీటీసీ మదన్లాల్ విద్యార్థులను శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మాట్లాడుతూచదువుతో మన తలరాతను మనమే మార్చుకొని,భవిష్యత్తు తరాలకుమార్గదర్శకంగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీ రామ్ నాయక్,మాజీ ఉపసర్పంచ్ బుజ్జి సెత్రాం నాయక్,మాజీ వార్డ్ మెంబర్ రంగు,రామ పెద్దలు తదితరులుపాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ టాపర్ తరుణ్ ను సన్మానించిన ఉపాధ్యాయ బృందం..



కేసముద్రం, ఏప్రిల్ 23: బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ మంగళవారం ప్రకటించిన వార్షిక పరీక్ష ఫలితాలలో కేసముద్రం మండలంలోని కల్వల మోడల్ స్కూల్ విద్యార్థి,నెల్లికుదురు మండలం చిన్న ముప్పారం గ్రామానికి చెందిన కారుపోతుల తరుణ్ ఎంపీసీ విభాగంలో 991/1000 రాష్ట్రస్థాయి మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్, ఉపాధ్యాయ బృందం తరుణ్ ను శాలువాతో ఘనంగా సన్మానించగా తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్, నరసయ్య, చంద్రమోహన్, చంద్రశేఖర్, రమేష్, శ్రీదేవి ,జయ ,రేఖ, లలిత ,ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు తీర్చాలి..



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్23,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మండల విద్యావనరుల కేంద్రంలో విద్యాశాఖ అధికారి కొమురయ్యకు మండల మధ్యాహ్న భోజన కార్మికుల కమిటీ అధ్యక్షురాలు ఖలీదా బేగం బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖలిదాబేగం మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట కార్మికుల ఏజెన్సీలను కొన్ని పాఠశాలల వారు తమ ఇష్టారీతిన మార్చుతూ మధ్యాహ్న భోజన వంట కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి స్పందించి వారి ద్వారా మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులకు సమాచారం అందజేయాలని కోరారు. ఒకవేళ ఎవరైనా గ్రూపులను మార్చిన యెడల వారిని వంట వండనివ్వబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం బాధ్యులు భాగ్యలక్ష్మి నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.











## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

## గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

## త్వరలోనే మహిళలకు మీసేవ,పౌల్ట్రీ, డైరీ వ్యాపారాలు ఏర్పాటుకు ప్రోత్సాహం అందించనున్న ప్రభుత్వం.

## కొత్తగూడ మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను,ఈషా ప్రైవేట్ హాస్పటల్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క.

కొత్తగూడ, ఏప్రిల్ 23 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రములో ఐ కే పి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా శక్తి క్యాంటీన్ మరియు ఈషా ప్రైవేట్ హాస్పటల్ ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కఈసందర్భంగాసీతక్కమాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఈ సంవత్సరం 23 వేల కోట్ల రూపాయలు రుణాలు బ్యాంక్ ద్వారా అందించామని రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఇందిరా మహిళాశక్తిక్యాంటీన్లనుప్రారంభించడం,జరుగుతుందని. నూతనమైన ఆహార పదార్థాలతో క్యాంటీన్లుఏర్పాటుచేస్తున్నామనిమంత్రి,సీతక్కతెలిపారు. అదే విధంగా మహిళలు మీ సేవ కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్మెంట్, డైరీ ఫాంలు, సోలార్ లైట్స్. అదేవిధంగా 60 లక్షల పాఠశాల ఏక రూప దుస్తులను మహిళా సంఘాల ద్వారా కుట్టించామని పేర్కొన్నారు. మహిళా శక్తి క్యాంటీన్‌లలో ఆహారం అమ్మ చేతి వంటల ఉండాలని,నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లు దేశానికే ఒక బ్రాండ్ గా నిలవాలని, స్థానిక వనరులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మహిళా శక్తి బిజినెస్ మోడల్స్ ను త్వరలోనే,రూపొందిస్తామన్నారు. రానున్నఐదుసంవత్సరాలలో మహిళా సంఘాలకు బ్యాంకురుణాలుఅందించడంతో పాటు మీసేవ, పౌల్ట్రీ, డైరీ వ్యాపారాలు, క్యాంటీన్ల ఏర్పాటుకు అన్ని రకాల ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందించడంతోపాటు వడ్డీ లేని రుణ సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది రాజీవ్ యువ వికాస్ స్కీం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నము, సోలార్ పెట్రోల్ బంకులు హెూటల్లు ఆర్టీసీ బస్సులు ఇచ్చి మహిళలను ఓనర్లుగా చేశాం

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం ఇప్పటివరకు 23 వేల కోట్ల బ్యాంకు రుణాలను ఇప్పించాము మహిళా సంఘాలు పదిమందికి ఉపాధిని కల్పించే స్థాయికి ఎదుగుతున్నాయి. కొత్తగూడలో త్వరలో సెంట్రల్ లైటింగ్ తో రోడ్డు డివైడింగ్ పనులు ప్రారంభిస్తాం నీతి అయోగ్ అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా వేగంగా అభివృద్ధి చెందిన మండలాలుగామహబూబాబాద్ జిల్లాలోని గంగారం, మండలం మొదటి స్థానంలో తర్వాత ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం రెండవ ర్యాంకు రావడం గర్వించదగ్గ విషయమని సీతక్క అన్నారు. కొత్తగూడ మండలం కోనాపురం విద్యార్థినికి ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించింది. గ్రామానికి చెందిన లెక్కల భాస్కర్ రెడ్డి శ్వేతా దంపతుల కూతురు అవంతిక కు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 466/470 సాధించి రాష్ట్రంలో మూడుర్యాంకుసాధించినందుకు అవంతికను శాలువాతో సన్మానించి అభినందించిన సీతక్క అనంతరం కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వజ్జ సారయ్య, ఓటాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోడెం మహేందర్, వారి కుమారుల వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్కఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు రూప్ సింగ్, చల్ల నారాయణరెడ్డి, సుంకరబోయిన మొగిలి, లావణ్య వెంకన్న, బిట్ల శ్రీనివాస్ కాడబోయిన జంపయ్య బొల్లు రమేష్ ఉపేంద్ర చారి, నోముల ప్రశాంత్ యాదవ్, వల్లపు రంజిత్, బోయినేని ప్రశాంత్ రెడ్డి, సిరిగిరి సురేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ విచ్ఛిన్నం కోసం టూరిస్టులపై ఉగ్రవాదుల దాడి




## బిజెపి మండలనాయకులు తోటరమేష్

## పార్టీలకతీతంగాఉగ్రవాదుల దాడిని ఖండిద్దాం

మహబూబాబాద్, ఏప్రిల్ 23మేజర్ న్యూస్(సూర్య) దేశాన్ని విచ్ఛిన్నం చేయడం కోసంఉగ్రవాదులు జమ్ము కాశ్మీర్ లోనిపహల్గాం ప్రాంతంలో టూరిస్టుల పై ఉగ్రవాదులు దాడి చేయడంపిరికిపంద చర్యఅని అన్నారు. బుధవారంమండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలోఉగ్రవాదులు చేసిన దాడిని బిజెపి మండల నాయకులు రమేష్ వ్యతిరేకిస్తూ కులమతాలకు పార్టీలకతీతంగఉగ్రవాదుల దాడిని ఖండించాలని పిలుపునిచ్చారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూదేశ ఐక్యత ను చాటలని అన్నారు

# పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను కలిసిన జంగా రాఘవరెడ్డి



దేవరుప్పుల ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని చౌరస్తా ప్రాంగణంలో పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను కలిశారు. హైదరాబాద్ నుండి దేవరుప్పుల మీదుగా మహబూబాబాద్ కు వెళుతున్న జంగా రాఘవరెడ్డి పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను కలిసి కాసేపు ముచ్చటించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో చాయ్ తాగి అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ కుశల ప్రశ్నలు వేశారు. మండలంలో నెలకొన్న సమస్యల గూర్చి అడిగి తెలుసుకున్నారు. దాదాపు అర్ధగంట పాటు అక్కడే కార్యకర్తల కోసం సమయం కేటాయించడంతో వారెంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ బి.యన్.రావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టూరిస్టులపై ఉగ్రవాదుల దాడి దుర్మార్గమైన చర్య దాడిలో మరణించిన వారికి కొవ్వొత్తులతో నివాళులు బిజెపి ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



భీమదేవరపల్లి, ఏప్రిల్ 23(మేజర్ న్యూస్ సూర్య):దేశాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం జమ్మూకశ్మీర్ పహెల్‌గామ్ లో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడి దుర్మార్గమైన చర్య అని బిజెపి మండల అధ్యక్షుడు శ్రీ రామోజు శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో బుధవారం బిజెపి ఆధ్వర్యంలో ఉగ్రదాడిలో మరణించిన వారికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ, నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టూరిస్టులను ఉగ్రవాదులు దాడి చేసి చంపడం బాధాకరమని, అమాయకపు పౌరులను లక్ష్యంగా చేసుకొని ఈ దుర్మార్గపు అమానవీయ చర్య క్షమించరానిదని అన్నారు. దీనిని సిగ్గుమాలిన చర్యగా అభివర్ణిస్తూ, పిరికిపందల పనిగా భావిస్తున్నామన్నారు. అనంతరం పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొంగల కొమురయ్య, దుర్గా సింగ్, పులుగు కరుణాకర్, నారాయణ, ఊసకోయిల కిషన్, మూల రాము, గుండేటి శ్రీధర్, దొంగల వేణు, బిక్షపతి, మేకల రాజు, బొజ్జపూరి పృథ్వీరాజ్, చుంచు రాంబాబు, బైరి సదానందం, చిదురాల రమేష్, మాడుగుల అజిత్, ఆలుగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ కుట్రలకు గురి కాకుండా చూడాలి





## కాంగ్రెస్ నాయకుల సమన్వయ లోపాలు సరిచేసుకోవాలి

## - మండల నాయకులను ఘాటుగా మందలించిన ఎమ్మెల్యే..

## - ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్

దంతాలపల్లి ఏప్రిల్23 (సూర్య న్యూస్) మండలం లో బుధవారం రైతు వేదికలో ఏర్పాటుచేసిన మండలముఖ్య నాయకుల సమీక్ష సమావేశంలో డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్ పాల్గొని ఆయన మాట్లాడుతూ కార్యకర్తల్లో ఏకాభిప్రాయం లేదని, ఎవరికి వారే యమునా తీరేలాగా పనిచేయడం సరికాదని అన్నారు, ఐకమత్యంతో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల వల్ల పనిచేయాలని అన్నారు, నాయకులు ఒక్కరొక్కరిగా రావడం కాదని ఒక నాయకుడు వెనకాల ప్రజాబలం ఉండాలని, అప్పుడే నాయకుడికి విలువ ఉంటుందని ఘాటుగా మందలించారు, సేవాలాల్ జయంతికి ఎంతో మంది వచ్చారు అని ప్రశ్నించారు?,స్థానిక ఎన్నికలు ముందు ఉన్నాయని ఎవరైతే నిలబడాలనుకుంటున్నారో ఖర్చు పెట్టడం వెనుకకు రావద్దు అని అన్నారు,అదేవిధంగా గ్రామ గ్రామాన యువజన మహిళ రైతు కమిటీలను పకడ్బందీగా నియామకం చేయాలని నాయకులకు తెలియజేశారు, అదేవిధంగా కార్యకర్తలనుసమిష్టిగా కలుపుకొని ఐకమత్యంతో పని చేయాలని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ ఉన్నప్పటికీ వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నారని నాయకులను ప్రశ్నించారు, కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ఉద్యోగాలను నింపిందన్నారు, భూభారతి తో అనేకమంది భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు ఇలాంటి ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నాయకులకు ప్రజలకు ఉందని తెలియజేశారు,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ కుటుంబం చేసే కుట్రలకు గురికాకుండా ప్రతి ఒక్కరు సైనికుల పని చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పి ఎస్ హెచ్ చైర్మన్ సంపటి రాము, ఏఎంసి వైస్ చైర్మన్ బట్టు నాయక్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పొన్నొటి బాలాజీ, కొమినేని రవీందర్, మాజీ ఎంపీటీసీలు నెమ్మది యాకన్న,కొమ్మినేని సతీష్ వెంకటరెడ్డి,రామ్ రెడ్డి పొద్దుటూరి మోహన్ యూత్ నాయకులు ఆవుల సురేష్,సంట సురేష్, జానీ పాషా తదితరులు పాల్గొన్నారు

# ఉగ్రదాడిలో మృతి చెందిన అమరులకు నివాళులు



## క్యాండిల్ ర్యాలీ

## జమ్మూ కాశ్మీర్ దాడిని ఖండించిన బిజెపి నాయకులు

శాయంపేట, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ సూర్య : కాశ్మీర్ లో మంగళవారం పర్యాటకుల పై పాకిస్తానీ తీవ్రవాదులు కాల్పులు జరిపి 27 మంది అమాయకులను పొట్టనపెట్టుకున్నారని అందుకు నిరసనగా బుధవారం శాయంపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి చనిపోయిన అమరులకు మండల బిజెపి నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రామకృష్ణ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి మాట్లాడుతూ నిన్న జరిగిన సంఘటనలో ఉగ్రవాదులు భారతీయులబట్టలు విప్పించి, మత ధ్రువీకరణ చేసుకుని మరీ కాల్పులు జరపడం దారుణమని అన్నారు.ముస్లిములందరూ టెర్రరిస్టులు కాదని,దాదాపుగా టెర్రరిస్టులుగా మారినోళ్లంతా ముస్లింలేనని తెలిపారు. ఈ విషయాన్ని ఇప్పుడిప్పుడే ప్రపంచం గుర్తిస్తుందని తెలిపారు.మన దేశ దరిద్రం గాంధీ,నెహ్రూ లాంటి చేతకాని ముందుచూపు లేని వ్యక్తుల వల్ల జరిగిన అసంపూర్తి దేశ విభజనని,మత ప్రాతిపదికన దేశాన్ని విభజించి అదే ప్రాతిపదికగా జనాభా బదలాయింపు చేయకపోవడంకారణమన్నారు. పాకిస్థాన్ కాశ్మీర్ ను ఆక్రమిస్తుంటే కాపాడుకోలేని చేతగానితనం, కాశ్మీర్ మరియూ మత పిచ్చి ముస్లింలకు చికిత్సకి మానని పుండుగా మారిందని, 77 ఏళ్లుగా దేశాన్ని ఇబ్బందులకు గురి చేస్తూ వేల మంది అమాయకుల ప్రాణాలు తీస్తూనే ఉందన్నారు. మన దేశంలో మత పిచ్చి రాక్షసులను సమర్థించే రాజకీయ పార్టీలు, హిందువుల ప్రాణాలు పోతే స్పందించకుండా,పాలస్తీనా తీవ్రవాదుల కోసం స్పందించే దిక్కుమాలిన సెక్యులరిస్టులకు ఈ దేశంలో కొదువ లేదన్నారు.

ఇలాంటి మత పిచ్చి రాక్షసులు ప్రపంచంలో ఏ ప్రాంతాన్ని వదలరని. అమెరికా,యూరప్ లోని బ్రిటన్,ఫ్రాన్స్,జర్మనీ లాంటి అనేక దేశాలు వీళ్ళ మత పిచ్చి తీవ్రవాదం రుచి చూసినాయని,వీళ్ళకి అభివృద్ధి సంక్షేమంతో పనిలేదని,ఇలాంటి మత పిచ్చి రాక్షసుల మీద మానవత్వం పనిచేయదని, చైనా దేశంలో లో చేసినట్టుగా మన దేశంలో కూడా మసీదులు,మదర్సాలు బంద్ చేసి మానసిక రోగులుగా గుర్తించి చికిత్స చేయాలన్నారు. లేదంటే ఇలాంటి రాక్షస మంద ఆకృత్యాలకు కాశ్మీర్, పశ్చిమ బెంగాల్, కేరళ , హైదరాబాద్ పాతబస్తీ, భయాందోళనలకు గురవుతున్నట్లుగా, రాబోయే రోజుల్లో దేశం మొత్తం గురవక తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు,బూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి, బాసాని నవీన్, బత్తుల రాజేష్, మేకల సుమన్,భూతం తిరుపతి, కన్నబోయిన రమేష్, కోమటి రాజశేఖర్,హనుమన్ల రమేష్, మోరే రంజిత్,మునుకుంట్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత 25 లీటర్ల గుడుంబా పట్టివేత . మహిళ అరెస్ట్



శాయంపేట, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పత్తిపాక గ్రామ చౌరస్తాలో మహిళ నుండి 25 మీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రతిపాక సెంటర్లో గుడుంబా అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి వెళ్ళగా సూర్య నాయక్ తండా కు చెందిన జరుబుల మంగమ్మ తన వద్ద ఉన్న 25 లీటర్ల గుడుంబా అమ్ముతుండగా ఆమెని పట్టుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు.దాని విలువ సుమారుగా రూ,, 7500 ఉంటుందన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్ల బహుకరణ అనంతరం తరగతుల ప్రారంభం



పాలకుర్తి ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలంలోని వావిలాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తండ మల్లయ్య అధ్యక్షతన నూతన కంప్యూటర్లను ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఒకటి నుండి 5వ తరగతి వరకు 101 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంప్యూటర్ ఆధారిత విద్య బోధనను పరిచయం చేస్తున్నట్టు ప్రకటించి ఏఐ ఆధారిత విద్యా బోధన నిర్వహించేందుకు పాఠశాలకు అనుమతి కల్పించింది అందుకుగాను గ్రామానికి చెందిన గంట రవి మరియు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గంటా రవీందర్ ఆధ్వర్యంలో ఐదు కంప్యూటర్లను పాఠశాలకు బహుకరించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యతో పాటు సాంకేతిక విద్యను కూడా అందుబాటులోకి తెచ్చింది ప్రాథమిక స్థాయి నుండే ప్రతి విద్యార్థి సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకొని ఉన్నత స్థాయికి ఎదగడంలో ,పై చదువులు చదవడానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. కంప్యూటర్ల దాత గంట రవీందర్ మాట్లాడుతూ ఉన్న ఊరికి సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే అణగారిన విద్యార్థులను అభివృద్ధి లోకి తీసుకురావడమే తన ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలోఏ ఏ పి సి ఛైర్పర్సన్ రాశాల లింగమ్మ,పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణయ్య, రాజకుమార్, శ్రీ గౌరీ ,రాజమణి, మహేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు,స్కూల్ మాజీ అధ్యక్షుడు శీల లింగయ్య, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్ము కాశ్మీర్ ఉగ్రదాడి క్షమించరాని నీచమైన చర్య - ఉగ్రదాడిని ఖండించిన రాష్ట్ర యువజన నాయకుడు నీలారపు శ్రీపాల్ యాదవ్



దేవరుప్పుల ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య):జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గామ్‌లో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడిన చర్య నీచమైనదని క్షమించరానిదని ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు నీలారపు శ్రీపాల్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశ్మీర్లో చిందిన ప్రతి భారతీయుడి రక్తపు బొట్టుకు బదులిస్తామని ఉగ్రవాదుల గుండెల్లో భారతీయ జెండా దింపి ఎగురవేస్తామని హెచ్చరించారు. ఈ హేమమైన చర్యకు బాధ్యులైన వారిని చట్టం వదిలిపెట్టదని మండిపడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారయాత్రకు వచ్చిన వారిపై విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారని ఈ దాడిలో సుమారు 27 మంది టూరిస్టులతో పాటు ఒక కాశ్మీరికి చెందిన స్థానిక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కుల మత ప్రాంత బేధాలు లేకుండా అన్నదమ్ముల వలె కలిసి మెలిసి బ్రతుకుతున్న భారతదేశంలో మతం పేరుతో మారణహోమం సృష్టించాలనుకోవడం అవివేకమని, పిరికిపంద చర్య అని, సామాన్యులను చుట్టుముట్టి ఆటంకంగా హత్య చేసి గెలిచామనుకోవడం అసమర్థతకు నిలువెత్తు నిదర్శనమని అక్కడ ఆగిన ఊపిరి ప్రతి భారతీయుడులోనూ ఉద్రేకాన్ని రగిలించిందని, ఉగ్ర తూటాలకు నేలరాలిన ప్రతి నెత్తుటి బొట్టు జవాబు కోరుకుంటుందని ఇలాంటి పిరికిపంద చర్యలకు భారత్ సరైన సమాధానం చెప్పే తీరుతుందని అన్నారు. ఉగ్రమూఖల దాడిలో మరణించిన వారికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తున్నానని అన్నారు.

# హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం



## సీఐటీయూ లో అంగన్వాడీ లు చేరికలు

పాలకుర్తి ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య) అంగన్వాడీ హక్కుల సాధన కోసం అందరూ కలసికట్టుగా ఐక్యంగా ఉద్యమిద్దామని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్%డ%హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి పిలుపునిచ్చారు.బుధవారం రోజున పాలకుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎండీ మైముదా అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను బలహీన పరచడం కోసమే పిఎం శ్రీ పథకం కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిందని క్రమక్రమంగా అంగన్వాడీ కేంద్రాలను రద్దు చేసే కుట్రలో భాగమే ఈ పిఎం శ్రీ పథకం అన్నారు.ఐసీడీస్ వస్తున్న నిధులను దారిమళ్లించి పి ఎం శ్రీ కి ఖర్చు చేస్తున్నరన్నారు.జి ఓ నెంబర్ 14 ను వెంటనే రద్దు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడి కేంద్రాల ఖుషి ఫలితమే దేశంలో పౌష్టికాహార లోపం తగ్గుదల బాలింతల జబ్బుల నివారణ పోలో నివారణ వంటి విషయాల్లో దేశం అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందన్నారు. గత 50 సంవత్సరాలుగా అంగన్వాడి కేంద్రాలు అశేషమైన కృషి ఫలితంగా 15 రకాల జబ్బులు నివారించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది అన్నారు. అంగన్వాడి కేంద్రాలు బలహీన పరచడం వలన బలహీన వర్గాల ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఇప్పటికే పూర్వ ప్రాథమిక విద్య కొనసాగిస్తున్నారని దీన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి అంగన్వాడి కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించాలని వారు కోరారు. నూతన విద్యా విధానం పేరుతోటి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వినాశకర విధానాలు ఐసిడిఎస్ను ప్రజలకు దూరం చేస్తున్నాయని ఐసిడిఎస్ రక్షణ అంగన్వాడి కేంద్రాల బలోపేతం కోసం సిఐటియు నిరంతరం కృషి చేస్తుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఒకే యాప్ ను అమలు చేయాలి మినీ టీచర్స్ కు పెండింగ్ లో ఉన్న 11 నెల వేతనం విడుదల చేయాలి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఉద్యోగ భద్రత లేక అంగన్వాడి కేంద్రాల్లో అధికారుల వేధింపులు ప్రజాప్రతినిధుల వేధింపులు గ్రామస్థాయి రాజకీయ నాయకుల వేధింపులు రోజురోజుకు తీవ్రతరం అవుతున్నాయని ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన గుడ్లను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచాలని వారు కోరారు. అంగన్వాడి కేంద్రాల్లో పక్కా భవనాలు మరుగుదొడ్ల సౌకర్యం బీరువాలు లేక రికార్డులు భద్రపరచుకోవడానికి అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని బల్లాలు కుర్చీలు లేక ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని వారు కోరారు. సెక్టార్ ప్రాజెక్టు పోషకాహార మీటింగులు బిఎల్ఓల డ్యూటీలు వల్ల అంగన్వాడి కేంద్రాల్లో ఉండలేక ఇబ్బందులు పడుతున్నారని కావున వారికి ఇతర పథకాలు సర్వే డ్యూటీలు వెయ్యొద్దన్నారు. అంగన్వాడి కేంద్రాలకు మే నెల సెలవులు ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కొడకండ్ల ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడి టీచర్లు వివిధ యూనియన్ల నుండి 200 మంది అంగన్వాడీ టీచర్లు వెల్ఫేర్లు సిఐటియు లో చేరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యాటాల సోమన్న, జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు, జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, మహబూబాబాద్ ప్రాజెక్టు జిల్లా సహాయ కార్యదర్శి స్వరూప, సరిత, భాగ్య, బి శోభారాణి, మంగ, భారతి, ఇందిరా, యాదమ్మ, ఉప్ప లక్ష్మి, మాధవి, శోభ తో పాటు అంగన్వాడీలు ఆయాలు పాల్గొన్నారు.

# డీజే సౌండ్ నిర్వాహకులకు నోటీసులిచ్చిన పోలీసులు..



పాలకుర్తి ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలలో డీజే,సౌండ్ సిస్టం యజమానులతో పాలకుర్తి పోలీస్ స్టేషన్లో వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీసన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ పర్యవేక్షణలో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య సూచనల మేరకు పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి,ఎస్సైలు పవన్ కుమార్,లింగారెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి మండలంలోని ఫంక్షన్ హాల్ యజమానులకు,డీజే,సౌండ్ సిస్టం యజమానులు పబ్లిక్ మీటింగ్లలో గాని,పెళ్లి ఊరేగింపులలో గాని,వివిధ మతాలకు సంబంధించి ప్రచార కార్యక్రమాలలో గాని పోలీసువారి అనుమతి లేకుండా డీజే,సౌండ్ సిస్టం పెట్టరాదని, ఒకవేళ పోలీసు వారి అనుమతి తీసుకుని డీజే,సౌండ్ సిస్టంపెట్టిన ఎడల భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు పగటిపూట 55 డిసిబుల్స్లోపు రాత్రి 10 గంటల లోపు45%ఓ% డిసిబుల్స్ లోపు సౌండ్ లెవెల్స్ పెట్టుకోవాలని, ఫంక్షన్ హాల్స్ యజమానులకు, డిజె సౌండ్ సిస్టం యజమానులకు నోటీసులు ఇచ్చారు.ఇట్టి నిబంధనలను అతిక్రమించిన యెడల చట్టపరంగా చర్య తీసుకోవడం జరుగుతుందని ఎస్సై లింగారెడ్డి హెచ్చరించినారు.

# జమ్మూకాశ్మీర్ హిందువులపై ఉగ్రదాడి కొవ్వత్తులతో నిరసన, అశ్రునివాళి



## భాజపా మండల అధ్యక్షుడు మారం రవికుమార్

పాలకుర్తి ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య) జమ్మూకాశ్మీర్ లోని పెహల్గామ్ లో యావత్ సమాజం దిగ్భ్రాంతి కరమైన సంఘటన చోటుచేసుకుంది, పర్యాటకులపై జీహాదీ ఉగ్రవాదులు దాడి చేసి వేటాడి వెంటాడి హిందువులను గుర్తించి అక్కడిక్కడే హతమార్చారు. అత్యంత కిరాతకంగా 30కి పైగా పర్యాటకులను చంపివేయగా వంద మందికి పైగా గాయపడ్డారు. ఈ ఉగ్రదాడిని నిరసిస్తూ భాజపా మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రాజీవ్ చౌరస్తా నుండి పొట్టి శ్రీరాములు చౌరస్తా వరకు హిందువులందరూ కలిసి కొవ్వత్తులు, కాగడాలతో నిరసన తెలుపుతూ జీహాదీ తీవ్రవాదం నశించాలి, ఉగ్రవాద సంస్థలను మట్టుబెట్టాలనే నినాదాలు చేసారు. అనంతరం రాజీవ్ చౌరస్తా వద్ద దాడిలో మరణించిన వారికి అశృనివాళులు అర్పించి, మౌనం పాటించారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమ నిర్వహకులు మాట్లాడుతూ హిందువులను హతమార్చడమే ధ్యేయంగా ఉగ్రసంస్థలు పనిచేస్తున్నాయని, కాశ్మీర్ లో హిందూ పర్యాటకులను ఐడీ కార్డులతో గుర్తించి మరీ చంపడం అతి కిరాకమైన చర్య అన్నారు. దారుణ మారణకాండకు పాల్పడిన ఉగ్రవాదులను కేంద్ర బలగాలు హతమార్చడమే అసలైన నివాళి అవుతుందని అన్నారు. ఇటువంటి ఉగ్రసంస్థలను నిషేధిస్తే మరో పేరుతో పుట్టుకొస్తారని, నిషేధంతో పనిలేకుండా ఉగ్రవాద సంస్థల సభ్యులందరినీ వెతికి హతమార్చడమే సరైన పరిష్కారం అన్నారు. ఉగ్రసంస్థలను పోషిస్తూ మన దేశంపై నిరంతరం ఉగ్రదాడులకు ప్రయత్నిస్తున్న పాకిస్తాన్ కి సరైన గుణపాఠం చెప్పాలని కేంద్రాన్ని కోరారు. హిందువులందరూ సంఘటితమై మన ధర్మాన్ని, కుటుంబాలని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నిరసనలో భాజపాజిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, భాజపా జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు,పెనుగొండ సోమేశ్వర,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్,సోషల్ మీడియా కన్వీనర్ రామారావు, కాసోజు సమ్మయ్య చారి, సీనియర్ నాయకులు. బచ్చు శ్రీనివాస్ బాలగాని మహేష్ తండా వినయ్, సుడిద యాకన్నా, యాకయ్య సోషల్ మీడియా చందు. సిహెచ్ శ్రీనివాస్. హిందూ సంఘాల నాయకులు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్. బొగ్గారపు వెంకటేశ్వర్లు దేవసాని కృపాకర్. బక్కర రవి. రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టూరిస్టులపై ఉగ్రవాదుల దాడి పిరికిపందల చర్య..

### బిజెపి మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్..



కేసముద్రం, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్ (సూర్య):జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని పహాల్గాం ప్రాంతంలో టూరిస్టులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని పిరికిపంద చర్యగా బిజెపి కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అభివర్ణించారు.దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు దేశ విచ్చిన్నం కోసం ఉగ్రవాదులు కుట్రపన్నినట్లు వెల్లడించారు. టూరిస్ట్ ప్రదేశమైన పహాల్గంలో ఉగ్రవాద దాడులలో 27 మంది టూరిస్టులు మృత్యువాత పడ్డారని, ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన టూరిస్టులకు వారి కుటుంబ సభ్యులకు బిజెపి కేసముద్రం మండల శాఖ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.క్లిష్టమైన ఈ స్థితిలో పార్టీలకతీతంగా ఉగ్రదాడిని ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉగ్రవాదులు తమ దాడితో టూరిస్ట్ ల ప్రాణాలు తీయడంతో పాటు జమ్ము కాశ్మీర్ లోని టూరిజం పై ఆధారపడి జీవిస్తున్న వారి ఉపాధిని దెబ్బ కొట్టారన్నారు.ఉగ్రవాద మూలాలను పూర్తిగా నాశనం చేయాలని రమేష్ పేర్కొన్నారు. 370 ఆర్టికల్ రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్లో ఇప్పుడిప్పుడే శాంతిభద్రతలు కుదుట పడుతున్న వేళ ఉగ్రవాద దాడులు జరగడం విచారకరమన్నారు.నిరాయుధులైన సామాన్యులను చంపడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఉగ్రదాడికి బాధ్యత వహించిన ఉగ్రవాద సంస్థతో పాటు ఉగ్రవాదులకు సహకారం అందించిన ఉగ్రవాదం మూలాలు ఉన్న వారిని సైతం కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మానవత వాదులందరు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మన ఐక్యతను ప్రదర్శించా లని ఉప్పునూతల రమేష్ విజ్ఞప్తి చేశారు.

### కేటీఆర్ ను కలిసిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



దేవరుప్పుల ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య):వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో ఏప్రిల్ 27న నిర్వహించే బి.ఆర్.ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాటు పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం ఓరుగల్లు కు విచ్చేసిన మాజీ మంత్రి వర్యులు, బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను మర్యాద పూర్వకంగా కలుసుకున్న బిఆర్ఎస్ జనగామ జిల్లా ముఖ్య నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త, బబ్బురి శ్రీకాంత్ గౌడ్.

## బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల మహాసభను విజయవంతం చేద్దాం





### మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం

దేవరుప్పుల ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మాట్లాడుతూ వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో ఈనెల 27న బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ సారధ్యంలో నిర్వహించబోయే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయడానికి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో తరలి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీఆర్ఎస్ రజజోత్సవ మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మండల అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు సీనియర్ నాయకులు దుబ్బాక రత్నాకర్ రెడ్డి ఎండి మజార్ పాషా ఎరువ రైఫెల్ రెడ్డి పెద్ది రవిందర్ లక్మి నారాయణ ధరగాని రాములు నరసింగరావు దొంటిక మహేష్ కాశబోయిన మల్లేష్ సులుగురి మహేష్ కత్తుల సుధాకర్ ఉడుత రాజుకుమార్ పడమటింటి బాలనర్సు ఇంగే యదగిరి భాషిపాక ఉప్పలయ్య వంగూరి వెంకన్న మైనాల కిష్టయ్య షాడ మొగులయ్య దొడ్డి వెంకటయ్య సులుగూరి రవి సుడిగాల మల్లేష్ తిరుపతయ్య వెంకన్న అశోక్ లక్ష్మణ్ అంజయ్య యాదగిరి సోమయ్య శ్రీను బీరయ్య రవి అశోక్ శ్రీకాంత్ నవీన్ అనిల్ ప్రణయ్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి రైలుకింద పడి ఆత్మహత్య...



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్23,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో శివునిపల్లి గ్రామానికి చెందిన గుర్రం అనిల్ (35) అనే వ్యక్తి మానసిక వ్యాధితో బాధపడుతూ చికిత్స చేసిన వ్యాధి నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది మంగళవారం రాత్రి గుర్తుతెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలాన్ని రైల్వే హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి,రైల్వే కానిస్టేబుల్ సీహెచ్ నరేష్ సందర్శించారు.బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం జరిపించి బుధవారం బంధువులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి తెలిపారు.మృతునికి భార్య కూతురు, కొడుకు ఉన్నారు.